మన నేషనలిస్ట్ వాయిస్
తెలుగు దిన పత్రిక
RNI : TGTEL/25/A4284
www.manantionalistvoice.com epaper.manantionalistvoice.com

రిపోర్టర్లు కావలెను
తెలుగులో రాయగల సమర్థత, సమాజం పట్ల అవగాహన ఉంటే చాలు.
తెలుగు రాష్ట్రాలలో సంచనాలు సృష్టిస్తున్న నేషనలిస్ట్ వాయిస్ మీకు సరైన వేదిక.. అన్ని జిల్లాల, మండలాల మరియు నియోజకవర్గాల పరిధిలో పనిచేసేందుకు అవకాశం కల్పింస్తోంది. రిపోర్టర్లు కావాలి.
ఇంకెందుకు ఆలస్యం...
9666023180.8096660656 నంబర్లకు వాట్సాప్‌లో మీ బయోడేటాను పంపండి.

ప్రచురణ: తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ | సంపుటి : 01 | సంచిక : 99 | 05 గురువారం,మార్చి 2026 | పేజీలు :12 | వెల: రూ. 3/-
హైదరాబాద్, నిజామాబాద్, వరంగల్, కరీంనగర్, రంగారెడ్డి, ఆదిలాబాద్, మెదక్, నల్గొండ, మహబూబ్ నగర్, ఖమ్మం, విజయవాడ, గుంటూరు, అమరావతి, క్రిష్ట, గోదావరి, కర్నూలు, చిత్తూరు, కడప, ప్రకాశం, శ్రీకాకుళం

# హోంమంత్రి అమిత్ షాతో సిఎం రేవంత్ భేటీ

- ఇటీవల నక్సల్స్ లొంగుబాటు తదితర విషయాల ప్రస్తావన
- సిఎంను, డిజిపి బృందాన్ని అభినందించిన అమిత్ షా



02

## ఇరాన్ యుద్ధ నౌకను
# మేమే ముంచేశాం

### అమెరికా రక్షణశాఖ మంత్రి పీట్ హెగ్సెత్

**న్యూఢిల్లీ,మార్చి4 మన నేషన్‌లిస్టు వాయిస్**

శ్రీలంక తీరంలో ఇరాన్ యుద్ధ నౌక 'ఐఆర్ఐఎస్ దేనా' ను తామే ముంచే శామని అమెరికా ప్రకటించింది. హిందూ మహాసముద్రంలో ఆ నౌకపై జలాంతర్గామి టార్పిడోలతో దాడి చేసినట్లు అమెరికా రక్షణశాఖ మంత్రి పీట్ హెగ్సెత్ ధ్రువీకరించారు. రెండో ప్రపంచ యుద్ధం తర్వాత శత్రుదేశంపై ఈ తరహా దాడి ఇదే మొదటిదని తెలిపారు. పెంటగాన్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు.

మిగతా 2 లో

# డిఎంకెతో కుదిరిన సీట్ల పంపకం

## కాంగ్రెస్‌కు 28 అసెంబ్లీ..ఒక రాజ్యసభ సీటు

02



02

# మాదిగలకు రాజ్యసభ సీటు ఇవ్వండి
## రాహుల్‌కు మందకృష్ణమాదిగ లేఖ





- ఇజ్రాయిల్ దాడులకు దీటుగా ఇరాన్ బాంబులు
- టెహ్రాన్ ప్రార్థనా మందిరంలో ఖమేనీ భౌలిక కాయం
- మూడ్రోజుల పాటు ప్రజల సందర్శనకు అనుమతి

**టెహ్రాన్,మార్చి4 మన నేషన్‌లిస్టు వాయిస్**

ఇరాన్, అమెరికా-ఇజ్రాయెల్ సంయుక్త కూటమి మధ్య యుద్ధం ఐదోరోజైన బుధవారంనాడు మరింత తీవ్రమైంది. దీంతో మధ్యప్రాచ్యంలో ఉద్రిక్తతలు అంతకంతకూ పెరుగుతున్నాయి. ఇరాన్ క్షిపణి లాంచర్లు, ఆయుధ ఫ్యాక్టరీలను టార్గెట్ చేస్తూ ఇజ్రాయెల్ దాడులు జరుపుతోంది. ఇరాన్‌లోని ఉర్మియా, కెర్మాన్‌షా నగరాలకు కూడా దాడులను విస్తరించింది. తూర్పు టెహ్రాన్‌లో భారీ పేలుడు శబ్దాలు వినిపిస్తున్నాయి. ఇదే సమయంలో ఇజ్రాయెల్‌తో సహా గల్ఫ్ దేశాల్లోని అమెరికా సైనిక స్థావరాలపై డజన్ల కొద్దీ బాలిస్టిక్ క్షిపణులు,

మిగతా 2 లో



02

## సింగూర్ డ్యామ్ భద్రతకు
# కట్టుదిట్టమైన చర్యలు

త్వరలోనే స్వయంగా
డ్యామ్ ను సందర్శిస్తా
ప్రాజెక్టుల భూసేకరణకు 5000 కోట్లు
జూన్ 2 నాటికి భూసేకరణ పూర్తి
పాలెం వాగు ప్రాజెక్ట్ గేట్లు,రెగ్యులేటర్ సమస్యలను పరిష్కరిస్తా
ప్రాజెక్ట్ పరిస్థితిని క్షేత్రస్థాయిలో వెళ్లి సమీక్షించండి
అధికారులకు మంత్రి ఉత్తమ్
కుమార్ రెడ్డి ఆదేశాలు
ప్రాజెక్టులపై మంత్రులు, అధికారులతో సచివాలయంలో సమీక్ష

# అంతర్జాతీయ మహిళ దినోత్సవం కానుక




02

6 లక్షల మంది మహిళల
హెల్త్ ప్రొఫైల్ తయారీ
ఈ నెల 8 నుంచి స్క్రీనింగ్ ప్రారంభం
టీ డయాగ్నస్టిక్స్ ద్వారా ఒక్కొక్కరికీ 30 రకాల పరీక్షలు
4 దశల్లో ఆరోగ్యశాఖ కార్యక్రమాలు
ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాలపై
మంత్రి దామోదర్ రాజనర్సింహ సమీక్ష

## 4 దశల్లో ఆరోగ్యశాఖ
# కార్యక్రమాలు

- కూటమి వచ్చాకనే పెట్టుబడుల రాక
- ఉద్యోగాలు, మౌలిక సదుపాయాల కల్పన
- విద్యాశాఖలో ఐటితో పాటు ఎఐ వినయోగం
- మధ్య తరగతి, పేదవారికి యూనివర్సల్ హెల్త్ స్కీమ్
- పేదల వైద్యం కోసం ఒక్కొక్కరికి 20లక్షల వరకు ఖర్చు
- పిపిపి మోడల్‌లో కాలేజీల నిర్మాణం
- ప్రతి నియోజకవర్గంలో 100 పడకల ఆస్పత్రులు
- చిన్న పరిశ్రమలకు పెద్ద ఎత్తున ప్రోత్సాహం
- 20లక్షల ఉద్యోగాల కల్పన హామీ దిశగా ప్రణాళిక
- 30,500కు పైగా ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చాం
- ఇప్పటివరకూ 6,28,327మందికి ఉద్యోగాలు
- టూరిజం అభివృద్ధితో ఉద్యోగాల కల్పనకు కృషి రూ.9,03,562 కోట్ల పెట్టుబడులు వచ్చాయి
- ఇప్పటికే 72 ప్రాజెక్టులకు శంకుస్థాపన విశాఖలో ఐటి కంపెనీలు స్థాపన జరుగుతున్నాయి
- అసెంబ్లీలో పలు అంశాలపై సుదీర్ఘంగా మాట్లాడిన చంద్రబాబు



02

మొదటిపేజీ తరువాయి

## హోంమంత్రి అమిత్ షాతో సిఎం రేవంత్ భేటీ

**న్యూఢిల్లీ,మార్చి4 మన నేషన్‌లిస్టు వాయిస్**

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి న్యూఢిల్లీ పర్యటన బిజీ బిజీగా సాగుతోంది. బుధవారం రాత్రి కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షాతో సీఎం రేవంత్ రెడ్డి భేటీ అయ్యారు. అందుకోసం అమిత్ షా నివాసానికి ఇప్పటికే సీఎం రేవంత్ రెడ్డి చేరుకున్నారు. ఈ సమావేశంలో పలు కీలక అంశాలు చర్చించినట్లు తెలుస్తోంది. సీఎం వెంట తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డి, ఎస్ఐబీ ఐజీ సుమతి, ఇంటెలిజెన్స్ అదనపు డైరెక్టర్ విజయ్ కుమార్ ఉన్నారు. ఇటీవల పలువురు మావోయిస్టు అగ్రనేతలు దేవ్ జీ అలియాస్ తిప్పిరి తిరుపతి, మల్లా రాజిరెడ్డి, నూనె నర్సింహరెడ్డి తదితరులు తెలంగాణ ప్రభుత్వం ఎదుట లొంగిపోయారు. ఈ విషయాన్ని సిఎం రేవంత్, డిజిపిలు కేంద్రహోంమతం÷-రి అమిత్ షాకు వివరించినట్లు తెలుస్తోంది. తెలంగాణకు సంబంధించి నక్సల్స్ నిర్మూలన జరిగిందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా అమిత్ షా సిఎం రేవంత్‌ను, డిజిపి బృందాన్ని అభినందించారు. దేశంలో మావోయిస్టులు నిర్మూలించేందుకు కేంద్రం నిర్దేశిరచుకున్న లక్ష్యం ఆపరేషన్ కగార్ మరికొద్ది రోజుల్లో ముగియనుంది. అలాంటి వేళ.. మార్చి మొదటి వారంలో అగ్రనేతలంతా ఒకేసారి తెలంగాణ ప్రభుత్వం ఎదుట లొంగిపోవడం దేశవ్యాప్తంగా చర్చ జరిగింది. అలాగే మావోయిస్ట్ పార్టీ కార్యదర్శి గణపతి అలియాస్ ముప్పాళ్ల లక్ష్మణ రావు నేపాల్‌లో ఉన్నారంటూ వార్త కథనాలు వెలువడ్డాయి. ఆయన ప్రస్తుతం వృద్ధాప్య సమస్యలతో బాధపడుతున్నారని సదరు కథనాల్లో స్పష్టం చేశారు. ఆయన్ని స్వదేశం తీసుకొచ్చేందుకు తెలంగాణ పోలీసులు ఇప్పటికే రంగంలోకి దిగారాంటూ ప్రచారం సాగుతోంది. ఇంకోవైపు దశాబ్దాలుగా అజ్ఞాతంలో ఉన్న గణపతి లొంగిపోవాలంటూ ఆయన సోదరుడు ఇప్పటికే మీడియా ద్వారా కోరిన విషయం విదితమే. ఈ మావోయిస్ట్ అగ్రనేతలు ఆసిఫాబాద్ అడవుల్లో పోలీసులు ఎదుట లొంగిపోయారు. వీరి లొంగుబాటులో తెలంగాణ పోలీసులు అత్యంత కీలకంగా వ్యవహరించారనే ప్రచారం సాగుతోంది. అలాంటి వేళ.. సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో డీజీపీతోపాటు సుమతి, విజయ్ కుమార్‌లను అమిత్ షా స్వయంగా అభినందించారని తెలుస్తోంది.

మొదటిపేజీ తరువాయి

# అంతర్జాతీయ మహిళ దినోత్సవం కానుక

**హైదరాబాద్,మార్చి4 మన నేషన్‌లిస్టు వాయిస్**

సహాక సంఘాల మహిళల హెల్త్ ప్రొఫైల్ రూపొందించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ కార్యక్రమాన్ని ఈ నెల 8వ తేదీన అంతర్జాతీయ మహిళా దినోత్సవం నాడు ప్రారంభించాలని ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అధికారులకు సూచించారు. ప్రజాపాలన-ప్రగతి ప్రణాళికలో భాగంగా ఆరోగ్యశాఖ నిర్వహించాల్సిన కార్యక్రమాలపై సెక్రటేరియట్‌లో మంత్రి దామోదర్ రాజనర్సింహ బుధవారం సమీక్ష చేశారు. ఈ సమావేశంలో ఆరోగ్యశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ క్రిస్టినా జడ్ చొంగ్తు, హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ కమిషనర్ సంగీత సత్యనారాయణ, ఆరోగ్యశ్రీ సీఈవో ఉదయ్ కుమార్, డ్రగ్ కంట్రోల్ అథారిటీ డైరెక్టర్ జనరల్ షానవాజ్ ఖాసీం, డీఎంఈ నరేంద్ర కుమార్, టీవీవీపీ కమిషనర్ అజయ్‌కుమార్, డీహెచ్ రవిందర్ నాయక్, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఈ నెల 6 నుంచి జూన్ 12 వరకూ 99 రోజులపాటు చేపట్టనున్న కార్యక్రమాలపై ఆరోగ్యశాఖ ఉన్నతాధికారులకు మంత్రి దిశానిర్దేశర చేశారు. హాస్పిటళ్లలో రోజువారీ వైద్య సేవలకు ఆటంకం కలగకుండా 99 డేస్ యాక్షన్ ఎ÷-లాన్ ఉండాలని సూచించారు. అధికారులు రూపొందించిన ప్రణాళికను స్వల్ప మార్పులతో మంత్రి ఆమోదించారు. మొత్తం 4 దశల్లో కార్యక్రమాలు నిర్వహించాలని నిర్ణయించారు. తొలి దశలో మార్చి 6 నుంచి 31వ తేదీ వరకు 26 రోజుల పాటు మాతా శిశు సంరక్షణ, కౌమార దశ బాలికలు, వృద్ధుల ఆరోగ్య సేవలపై దృష్టి కేంద్రీకరించనున్నారు. హాస్పిటళ్లలో పారిశుధ్య నిర్వహణ, పెండింగ్ ÷ళ్లె పరిష్కారం, ఆస్తుల వెరిఫికేషన్ వంటి పరిపాలనా పరమైన అంశాలను చక్కదిద్దడంతో పాటు.. క్షేత్రస్థాయిలో రక్తహీనత నివారణ, పాఠశాలలు, అంగన్‌వాడీల్లో పిల్లలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించనున్నారు. మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని సెల్ఫ్ హెల్ప్ గ్రూపు మహిళల హెల్త్ ప్రొ÷ల్ తయారీ ప్రోగ్రామ్‌ను ప్రారంభిస్తారు. తెలంగాణ డయాగ్నస్టిక్స్ సహకారంతో ఒక్కో మహిళకు మొత్తం 30 రకాల పరీక్షలు చేయనున్నారు. మార్చి 8 నుంచి మూడు దశల్లో సుమారు 46 లక్షల మంది మహిళలకు పరీక్షలు చేయనున్నారు. తొలి దశలో ప్రతి జిల్లా నుంచి 5 మండలాల్లో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించి, రెండో దశలో మరో 10 మండలాల్లో, చివరి దశలో మిగిలిన అన్ని మండలాల్లో స్క్రీనింగ్ చేపట్టనున్నారు. మొత్తం స్క్రీనింగ్‌ను 6 నెలల్లో పూర్తి చేయాలని మంత్రి సూచించారు.ప్రజాపాలన రెండో దశను ఏప్రిల్ 1 నుంచి 15వ తేదీ వరకు నిర్వహిస్తారు. ఈ 15 రోజుల్లో అసంక్రమిత వ్యాధులైన బీపీ, షుగర్, కేన్సర్ వంటి వాటిని గుర్తించేందుకు సబ్ సెంటర్ల పరిధిలో విస్తృతమైన స్క్రీనింగ్ క్యాంపులు ఏర్పాటు చేస్తారు. జిల్లా డే కేర్ కేన్సర్ సెంటర్లలో కీమోథెరపీ సేవలను మ్యాపింగ్ చేయడంతో పాటు, డయాలసిస్ రోగులకు వైరల్ ఇన్ఫెక్షన్ పరీక్షలు తప్పనిసరి చేయాలని మంత్రి ఆదేశించారు. ఇక ఏప్రిల్ 16 నుంచి మే 15 వరకు సాగే మూడో దశలో అంటువ్యాధుల నియంత్రణ, ప్రజారోగ్య సన్నద్ధతపై యంత్రాంగం దృష్టి సారించనుంది. టీబీ ముక్త్ భారత్ లక్ష్యంగా టీబీ కేసులను గుర్తించడంతో పాటు.. ఎండలు ముదురుతున్న నేపథ్యంలో వడదెబ్బ, డెంగ్యూ, మలేరియా వంటి సీజనల్ వ్యాధులపై ప్రజల్లో అవగాహన కల్పించి, అత్యవసర మందులను అందుబాటులో ఉంచాలని మంత్రి ఆదేశించారు.÷ళి 16 నుంచి జూన్ 12 వరకు నాలుగో దశలో పట్టణ ప్రాంతాల్లో ఆరోగ్య సేవలను విస్తరించనున్నారు. ముఖ్యంగా జీహెచ్ఎంసీ, సైబరాబాద్, మేడ్చల్ పరిధిలోని 145 అర్బన్ పీహెచ్‌సీలను పాలిక్లినిక్స్‌గా అప్‌గ్రేడ్ చేసి, స్పెషాలిటీ వైద్య సేవలను అందించాలని మంత్రి సూచించారు.

మొదటిపేజీ తరువాయి

# ఇరాన్ యుద్ధ నౌకను మేమే ముంచేశాం

ఇజ్రాయెల్‌తో కలిసి ఇరాన్‌పై దాడులను ఇప్పుడిప్పుడే ప్రారంభించామని, త్వరలో మరిన్ని దాడులు జరగబోతున్నాయని చెప్పారు. తమ వద్ద అపరిమిత సంఖ్యలో గ్రావిటీ బాంబులు ఉన్నాయని, వాటిని ఉపయోగిస్తామన్నారు. కొన్ని రోజుల్లోనే ఇరాన్ గగనతలాన్ని పూర్తిగా తమ నియంత్రణలోకి తీసుకుంటామని ధీమా వ్యక్తం చేశారు. ఇరాన్ (ఎసజీని) అణు కార్యక్రమాలను నాశనం చేయడంపైనే తమ దృష్టి ఉందని చెప్పారు. తమ దేశ తీరంలో ఓ ఇరాన్ యుద్ధ నౌక మునిగిపోతున్నట్లు శ్రీలంక ప్రకటించిన విషయం తెలిసిందే. అందులోని 32 మందిని రక్షించి.. ఆస్పత్రిలో చేర్చినట్లు ఓ ఉన్నతాధికారి తెలిపారు. ఆ నౌకలో 180 మంది ఉన్నట్లు సమాచారం ఉందని చెప్పారు. మరోవైపు.. ఘటనాస్థలంలో ఇప్పటివరకు 87 మృతదేహాలను గుర్తించినట్లు శ్రీలంక నౌకాదళం తెలిపింది.

మొదటిపేజీ తరువాయి

# డిఎంకెతో కుదిరిన సీట్ల పంపకం

## కాంగ్రెస్‌కు 28 అసెంబ్లీ..ఒక రాజ్యసభ సీటు

**చెన్నై,మార్చి4 మన నేషన్‌లిస్టు వాయిస్**

తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో చిరకాల భాగస్వామ్య పక్షమైన డీఎంకేతో కాంగ్రెస్ మరోసారి కలిసి పోటీ చేయడం ఖాయమైంది. సీట్ల పంపకాల్లో భాగంగా కాంగ్రెస్‌కు 28 అసెంబ్లీ సీట్లతో పాటు ఒక రాజ్యసభ సీటును డీఎంకే ఆఫర్ చేసింది. ఇందుకు కాంగ్రెస్ సుముఖత వ్యక్తం చేసినట్టు పార్టీ వర్గాల సమాచారం. సీట్ల పంపకాల అంశంపై డీఎంకే అధ్యక్షుడు ఎంకే స్టాలిన్‌తో కూడా కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే ఫోనులో మాట్లాడినట్టు చెబుతున్నారు. తమిళనాడులో 234 అసెంబ్లీ స్థానాలు ఉండగా, డీఎంకేతో కూటమిలో భాగంగా 30 సీట్లకు తగ్గేది లేదని కాంగ్రెస్ పట్టుబడుతూ వచ్చింది. దీంతో సీట్ల పంపకాలపై పరిష్కారానికి డీఎంకేతో సంప్రదింపులు జరిపే బాధ్యతను కాంగ్రెస్ సీనియర్ నేత పి.చిదంబరానికి పార్టీ అధిష్ఠానం అప్పగించింది. కాగా, తమిళనాడు ఎన్నికల్లో అరవింద్ కేజ్రీవల్ సారథ్యంలోని ఆమ్ ఆద్మీ పార్టీ తొలిసారి ఎన్నికల బరిలోకి దిగనుంది. డీఎంకేతో కలిసి పోటీ చేసేందుకు ఆప్ నిర్ణయం తీసుకుంది. సీట్ల పంపకాలపై ఆ పార్టీతో చర్చలు జరుపుతోంది. దీనిపై తమిళనాడు ఆప్ కన్వీనర్ ఎస్ఏఎన్ వశీగరణ్ మీడియాతో మాట్లాడుతూ, డీఎంకే సమన్వయ కమిటీని కలిసామని, కొన్ని సీట్లు అడిగామని చెప్పారు. బీజేపీని అడ్డుకోవడానికి బలమైన కూటమి అవసరమన్నారు. గత పర్యాయం పార్లమెంటు ఎన్నికల్లో బలమైన విపక్ష కూటమి ఏర్పడిందని, అందులో ఆప్ కూడా ఉందని గుర్తుచేశారు. తమిళనాడులో డీఎంకేతో పొత్తుతో ముందుకు వెళ్లాలనుంటున్నామనీ, కేజ్రీవాల్ సైతం ఎంకే స్టాలిన్‌తో మాట్లాడతారని, కచ్చితంగా తమ పార్టీకి గణనీయమైన సీట్లు దక్కుతాయని ఆశిస్తున్నామని చెప్పారు. దక్షిణాదిన ఆప్ భారీ ఓపినింగ్స్ రాబట్టుకుంటుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

## సింగూర్ డ్యామ్ భద్రతకు కట్టుదిట్టమైన చర్యలు

**హైదరాబాద్,మార్చి4 మన నేషన్‌లిస్టు వాయిస్**

సింగూర్ డ్యామ్ భద్రత ప్రభుత్వానికి అత్యున్నత ప్రాధాన్యమని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. హైదరాబాద్ మహానగరానికి ప్రాణాధారంగ నిలిచిన సింగూర్ ప్రాజెక్టు పరిరక్షణకు రాష్ట్ర ప్రభుత్వం పూర్తిస్థాయిలో చర్యలు తీసుకుంటుందని ఆయన తెలిపారు. స్వయంగా తాను సింగూర్ ప్రాజెక్టును సందర్శించి పరిస్థితిని పూర్తిస్థాయిలో సమీక్షిస్తానని ఆయన ప్రకటించారు. బుధవారం ఉదయం సహచర మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ధనసరి అనసూయ సితక్క,వివేక్ వెంకటస్వామి లతో కలసి డాక్టర్ బి.ఆర్.అంబెద్కర్ సచివాలయంలో ఆయన నీటిపారుదలశాఖ ఇంజినీర్లతో ఉన్నత స్థాయిలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ జంటనగరాలకు తాగునీటిని సరఫరా చేస్తూ, పరిసర ప్రాంతాలకు సాగునీరూ అందిస్తున్న సింగూర్ ప్రాజెక్టును పరిరక్షించడంతో పాటు పునరుద్ధరణ విషయంలో ఎటువంటి రాజీ ఉండబోదని ఆయన స్పష్టం చేశారు. జాతీయ ఆనకట్ట భద్రతా సంస్థతో పాటు, రాష్ట్ర అధికారుల నుంచి భద్రతా పరిస్థితిపై హెచ్చరికలు వచ్చినట్టు ఆయన పేర్కొన్నారు. ప్రమాదాలను నివారించేందుకు తక్షణ సాంకేతిక జోక్యాలు, నీటిమట్టం దిగువన అండర్‌వాటర్ పరిశీలనలు, మరమ్మత్తు పనులను వేగవంతం చేయాలని ఆయన ఆదేశించారు. సంగారెడ్డి జిల్లాలో ఉన్న సింగూర్ డ్యామ్ పై 2025 మధ్యకాలం నుండే రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని ఆయన తెలిపారు. ఆ సమయంలో నిర్వహించిన అంచనాల్లో ఎంబాంక్మెంట్‌లో చీలికలు, స్లోప్ ఎరోషన్, రివెట్‌మెంట్ నష్టం, ప్లంజ్ పూల్ సమస్యలు వెలుగులోకి వచ్చాయన్నారు. ఇవి దిగువ ప్రాంతాల్లో వరద ముప్పుకు దారితీసే అవకాశాలపై ఆందోళనలు రేకెత్తించాయన్నారు. 29.91 టీఎంసీల స్థూల సామర్థ్యం గల ఈ రిజర్వాయర్ ప్రతీ సంవత్సరం హైదరాబాద్‌కు 6,7 టీఎంసీల నీటిని సరఫరా చేస్తోందని ఆయన తెలిపారు. డ్యామ్ భద్రత విషయంలో పూర్తి బలోపేతం జరిగే వరకు అధిక ప్రమాదం కలిగించే ఆపరేషన్లు నిలిపివేయాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారులను ఆదేశించారు.

మొదటిపేజీ తరువాయి

# 4 దశల్లో ఆరోగ్యశాఖ కార్యక్రమాలు

**అమరావతి,మార్చి4 మన నేషన్‌లిస్టు వాయిస్**

పెట్టుబడులు, ఉద్యోగాలు, మౌలిక సదుపాయాల కల్పన ఊపందుకుందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వెల్లడించారు. ఆయా అంశాలపై బుధవారం నాడు అసెంబ్లీలో సీఎం చంద్రబాబు నాయుడు సుదీర్ఘంగా వివరించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రసంగిస్తూ.. 'విద్యాశాఖలో ఐటీని వినియోగించుకున్న అనంతరం ఏఐను సైతం వినియోగించుకుంటున్నారు. మధ్య తరగతి, పేదవారికి యూనివర్సల్ హెల్త్ కవరేజి తేవడంతోపాటు ప్రతి ఒక్కరికీ రూ.2.50లక్షల ఇన్సూరెన్స్ ఎన్డీయే ప్రభుత్వం చేసింది. పేద వారికి వైద్యం కోసం ప్రతి ఒక్కరికీ రూ.20లక్షల వరకూ ఖర్చు చేయడానికి సిద్ధం. పీపీపీ కింద కాలేజీల నిర్మాణం చేస్తున్నాం. ప్రతి నియోజకవర్గంలో 100 పడకల ఆస్పత్రులు ఏర్పాటు చేస్తాం అని అన్నారు. పీపీపీ అంటే ప్రైవేట్ కాదు.. పబ్లిక్ ప్రైవేటు పార్ట్‌నర్‌షిప్ మాత్రమే. మాతృభాషలోనే ప్రాథమిక విద్య ఉండాలి. అందుకే దానిని మనం ప్రోత్సహిస్తున్నాం గత పాలనలో చాలా పరిశ్రమలు రాష్ట్రాన్ని విడిచి వెళ్లిపోయాయి. బ్రాండ్ పోతే చాలా కష్టం. ఆర్బీఐ ఇటీవల ఒక పబ్లికేషన్ ఇచ్చారు. అయితే దీని ప్రకారం మన రాష్ట్రంలో చిన్న పరిశ్రమలు తగ్గిపోయాయి. గత ప్రభుత్వం గంజాయిని ప్రోత్సహించింది తప్ప ఒక్క డీఎస్సీ, ఒక్క కానిస్టేబుల్ ఉద్యోగం కూడా ఇవ్వలేదు. 20లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని మాట ఇచ్చాం.. దాన్ని నిలబెట్టుకుంటాం. మంత్రి నారా లోకేశ్ నేతృత్వంలోని ఉద్యోగాలు కల్పించే కమిటీ చాలా బాగా పనిచేస్తోంది. టూరిజానికి పరిశ్రమల స్థాయి కల్పించాం. నియోజకవర్గానికి ఒక పారిశ్రామిక పార్క్ పెడుతున్నాం. ఎంఎస్ఎంఈలలో సుమారు 2.40లక్షల వరకూ ఉద్యోగాలు వచ్చాయి. ప్రభుత్వ ఉద్యోగాలు 30,500కు పైగా ఇచ్చాం. రాష్ట్రంలో ఇప్పటివరకూ 6,28,327మందికి ఉద్యోగాలు ఇచ్చాం అన్నారు. 20నెలల్లో టీడీపీ, జనసేన, బీజేపీలు ఒకే మాటగా నిలబడ్డాయి. ఒక్క రూపాయికి విశాఖలో భూమి కేటాయించాలన్నప్పుడు నేను ఆలోచించా. అయితే మొదట టీసీఎస్‌కు ఇచ్చాం. ఈ నిర్ణయంతో అనేక మార్పులు వచ్చాయి. గత 20 నెలల్లో అనేక కంపెనీలు విశాఖకు క్యూ కట్టాయి. ఆర్సెలర్ మిట్టల్ 69 వేల కోట్ల ఫేజ్ వన్‌ను ప్రారంభిస్తారు. అందుకు మార్చి 26న భూమి పూజ చేస్తాం. ఏప్రిల్ నెలలో విశాఖలో గూగుల్‌కు భూమి పూజ చేస్తాం. ఇకపై ఎవ్వరూ ప్రభుత్వం వద్దకు వచ్చే అవసరం లేకుండా వారికి ఇవ్వాల్సిన మొత్తాన్ని ఆన్‌లైన్‌లోనే అందిస్తాం. అతిథి దేవోభవ మన విధానం.... టూరిజం మా ప్రయారిటీ' అని చెప్పారు. విశాఖ పార్ట్‌నర్‌షిప్ సమ్మిట్‌తో దూకుడు.. 15 రంగాల్లో 613 ఒప్పందాలు తద్వారా రూ.13.25 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయి. 16.13 లక్షల మందికి ఉద్యోగాలు రానున్నాయి. ఇప్పటి వరకు 20 నెలల్లో 15 సార్లు ఎస్ఐపీబీ సమావేశం జరిగిది. అందులో మొత్తం 237 ప్రాజెక్టులకు ఆమోదం తెలిపాం. రూ.9,03,562 కోట్ల పెట్టుబడులు వచ్చాయి. ఇప్పటికే 72 ప్రాజెక్టులకు శంకుస్థాపన చేశాం. ఎస్ఐపీబీ ఆమోదంతో 8,54,817 ఉద్యోగాలు వస్తున్నాయి. 77,469 మంది నిరుద్యోగ యువతకు స్కిల్ ట్రైనింగ్‌తోపాటు వర్క్ ఫ్రమ్ హోం ఫెసిలిటీ కల్పిస్తాం. విశాఖలో గూగుల్ డేటా సెంటర్, టీసీఎస్, కాకినాడలో గ్రీన్ హైడ్రోజన్. అలాగే రాష్ట్రానికి ఎల్జీ, ఐబీఎం, కాగ్నిజెంట్, సిఫీ, బీపీసీఎల్, టాటా పవర్, రెన్యూ పవర్, తాజ్, ఐటీసీ, రిలయన్స్, రేమాండ్ వంటి బడా సంస్థలు వస్తున్నాయి. 20 నెలల్లో 6.28 లక్షల ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాం. కూటమి ప్రభుత్వం వచ్చాక మొత్తం 6,28,347 ఉద్యోగాలు సాకారమయ్యాయి. ప్రభుత్వ ఉద్యోగాలు 30,607 ద్వారా డీఎస్సీ, కానిస్టేబుళ్ల నియామకాలు పూర్తి చేశాం అని చంద్రబాబు వివరించారు. విశాఖపట్నం, అమరావతి, తిరుపతి 3 ఎకనామిక్ రీజియన్లుగా రాష్ట్రాభివృద్ధి చేస్తున్నాం. 2047 నాటికి విశాఖ రీజియన్‌లో 800 బిలియన్ డాలర్ల జీడీపీ లక్ష్యంగా ముందుకు వెళ్తున్నాం. ఒక్కో ప్రాంతంలో ఒక్కో రంగం అభివృద్ధికి మాస్టర్ ఎ÷-లాన్‌కు రూపకల్పన చేశాం. ఐటీ, జీసీసీ, డేటా సెంటర్ హబ్‌గా విశాఖపట్నం. క్వాంటం సిటీగా అమరావతి. రాయలసీమలో స్పేస్, ఏరోస్పేస్, డిఫెన్స్, డ్రోన్, ఎలక్ట్రానిక్స్ అండ్ హార్టికల్చర్ ప్రాధాన్యం. కొప్పర్తి, ఓర్వకల్లు నోడ్ ? అనకాపల్లిలో బల్క్ డ్రగ్ పార్క్. నెల్లూరులో రూ.95 వేల కోట్లతో బీపీసీఎల్ రి÷నైరీ.. సీమలో స్పేస్ సిటీ, డ్రోన్ సిటీగా అభివృద్ధి చేస్తున్నాం. అతిథి దేవోభవ అనేది మన విధానం. ఆత్మీయత పంచడంలో మనల్ని మించిన వారు లేరు. టూరిజం కేవలం ఆదాయ వనరు కాదు. తెలుగు నేల సంస్కృతి, సంప్రదాయాలను దశదిశలా చాటే వేదిక. పర్యాటక రంగానికి పరిశ్రమ హోదా కల్పించాం. క్యాపిటల్ సబ్సిడీ, రీయింబర్స్‌మెంట్, స్టాంపు డ్యూటీ మినహాయింపులు, పారదర్శక భూ కేటాయింపులు వంటి చేశాం. హోటళ్లు, రిసార్టులు, టెంట్ సిటీలు, థీమ్ పార్కులు మౌలిక సదుపాయాలలో భారీ పెట్టుబడులు వచ్చాయి.



# ప్రధానమంత్రి సంసద్ క్రీడ మహోత్సవం

**ఇబ్రహీంపట్నం, 04 మార్చి మన నేషన్‌లిస్టు వాయిస్**

రంగారెడ్డి జిల్లా, ప్రధానమంత్రి సంసద్ క్రీడా మహోత్సవం లో భాగంగా భువనగిరి పార్లమెంట్ పరిధిలో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం జరిగింది. ఈరోజు కుంట్లూర్ లో ఇబ్రహీంపట్నం, ఆరుట్ల టీమ్ ల మధ్య జరిగిన ఫైనల్ మ్యాచ్ లో ఇబ్రహీంపట్నం కు మొదటి బహుమతి, ద్వితీయ బహుమతి ఆరుట్ల గ్రామలు గెలువడం జరిగింది గెలిచినా వారికి మొదటి ద్వితీయ బహమతులు ఇవ్వడానికి వచ్చిన బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రామచందర్ రావు, ఉపాధ్యక్షులు బూర నర్సయ్య గౌడ్, రాష్ట్ర కార్యదర్శి కొప్పు బాషా, బోసుపల్లి ప్రతాప్, లచ్చి రెడ్డి , మద్రిపల్లి అంజయ్య యాదవ్, పోరెడ్డి అర్జున్ రెడ్డి , బిజెపి ఇబ్రహీంపట్నం మున్సిపల్ అధ్యక్షులు ముత్యాల మహేందర్. తదితరులు పాల్గొన్నారు.

మొదటిపేజీ తరువాయి

# మాదిగలకు రాజ్యసభ సీటు ఇవ్వండి

**వరంగల్,మార్చి4 మన నేషన్‌లిస్టు వాయిస్**

రాజ్యసభ ఎన్నికల్లో మాదిగలకు ప్రాధాన్యం ఇవ్వాలని ఏఐసీసీ అగ్రనేత, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీకి ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ బహిరంగ లేఖ రాశారు. ఈ లేఖలో పలు అంశాలను ప్రస్తావించారు. తెలంగాణలో భర్తీకాబోతున్న రెండు రాజ్యసభ స్థానాల్లో ఓ స్థానం మాదిగలకు అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. గత పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ఎస్సీ స్థానాలైన పెద్దపల్లి, వరంగల్, నాగర్ కర్నూల్ స్థానాల్లో కూడా మాదిగలకు ఎందుకు అవకాశం ఇవ్వలేదని ప్రశ్నించారు. తెలంగాణ నుంచి పార్లమెంట్‌లో మాదిగలకు ప్రాతినిధ్యం లేదని చెప్పుకొచ్చారు. ఇప్పుడు రాజ్యసభ స్థానాల్లో ఓ స్థానమైనా మాదిగలకు అవకాశం కల్పించాలని మందకృష్ణ మాదిగ పేర్కొన్నారు.

మొదటిపేజీ తరువాయి

# ఐదోరోజూ పరస్పర దాడులు

కెర్మాన్ సిటీ శివార్లలో ఇజ్రాయెల్‌కు చెందిన హెర్మేస్ డ్రోన్‌ను కూల్చేసినట్టు కెర్మాన్ ప్రావిన్స్‌లోని ఐఆర్‌జీసీ ప్రాంతీయ విభాగం తెలిపింది. గత 24 గంటల్లో మూడు హెర్మేస్ డ్రోన్‌లను కూల్చేసినట్టు ప్రకటించింది. మధ్యప్రాచ్యంలోని ఇరాక్ 'ఎర్బిల్ బేస్', కువైట్‌లోని అలీ అల్ సలేమ్ ఎయిర్‌బేస్, అరిఫ్‌జాన్ ఎయిర్ బేస్ సహా అమెరికా సైనిక స్థావరాలపై ఇంతవరకూ 230 డ్రోన్లు పేల్చినట్టు తెలిపింది. ఇజ్రాయెల్ గత శనివారంనాడు టెహ్రాన్‌పై దాడులు ప్రారంభించినప్పటి ఇంతవరకూ ఇరాన్‌లో 800 మంది వరకూ ప్రాణాలు కోల్పోయినట్టు అధికారులు చెబుతున్నారు. కాగా, ఐదు రోజుల్లో ఇరాన్‌లోని 1,700 లక్ష్యాలపై దాడులు చేసినట్టు యునైటెడ్ స్టేట్స్ సెంట్రల్ కమాండ్ తెలిపింది. వీటిలో నావికాదళ నౌకలు, సబ్‌మెరీన్లు, యాంటీ షిప్ క్షిపణి వ్యవస్థలు, కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్లు కూడా ఉన్నాయని వెల్లడించింది. కాగా, ఇజ్రాయెల్ దాడుల్లో మరణించిన ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా అల్ ఖమేనీకి ప్రజలు బుధవారం రాత్రి నుంచి మూడు రోజులు నివాళులు అర్పించనున్నాయి. పేటికలో ఉంచిన ఆయన మృతదేహాన్ని టెహ్రాన్‌లోని ప్రార్థనా మందిరంలో ఉంచనున్నారు.

## కేంద్ర జాబితాలో లేని 40 బిసి కులాలు

## జనగణనలో వారిని కూడా చేర్చేలా చూడాలి

## సిఎస్‌ను కోరిన తెలంగాణ బిసి కమిషన్

**హైదరాబాద్,మార్చి4 మన నేషన్‌లిస్టు వాయిస్**

తెలంగాణ రాష్ట్రంలో జనగణన కార్యక్రమంలో భాగంగా మే 11 నుంచి జూన్ 9 వరకు గృహాల నమోదు జరగనుంది. ఆ తర్వాత జనాభా గణన 2027 ఫిబ్రవరి 9 నుండి ఫిబ్రవరి 28, వరకు జరగనుంది. జనగణనలో కేంద్ర ప్రభుత్వ ఓబీసీ లిస్టులో ఉన్న తెలంగాణలోని 90 కులాల ప్రజలను మాత్రమే ఓబీసీలుగా గణనలోకి తీసుకోవడం జరుగుతోంది. తద్వారా తెలంగాణలో ఉన్న బీసీ కులాల సంఖ్యను తక్కువగా చూపెట్టే ప్రమాదం ఉంది. తెలంగాణ రాష్ట్రంలో 130 కులాలను వెనుకబడిన తరగతుల కులాలుగా గుర్తించడం జరిగింది. కాని కేంద్ర ప్రభుత్వం ఓబీసీ లిస్ట్‌లో కేవలం 90 కులాలను మాత్రమే చేర్చి 40 కులాలను చేర్చడం జరగలేదు. తద్వారా తెలంగాణలో బీసీల సంఖ్య తక్కువగా నమోదు అయ్యే అవకాశం ఉంది. బీసీ లిస్ట్‌లో లేని 40 కులాలను కూడా ఓబీసీ లిస్ట్‌లో చేర్చాలని గతంలో రాష్ట్ర ప్రభుత్వం, బీసీ కమిషన్ తరపున కేంద్ర ప్రభుత్వాన్ని కోరడం జరిగింది. కాని ఇప్పటివరకు దానిపై ఎటువంటి నిర్ణయం తీసుకోలేదు. కేంద్ర ప్రభుత్వం ఈ 40 కులాలను ఓబీసీ లిస్ట్‌లో చేర్చిన తర్వాతనే తెలంగాణ రాష్ట్రంలో జనగణనను ప్రారంభించాలి. విషయాన్ని కేంద్ర ప్రభుత్వం దష్టికి తీసుకొచ్చి తెలంగాణ రాష్ట్రానికి చెందిన 40 బీసీ కులాలను కేంద్ర ఓబీసీ లిస్ట్‌లో చేర్చేవిధంగా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావుకి ఒక లేఖ ద్వారా విజ్ఞప్తి చేయడం జరిగిందని బిసి కమిషన్ తెలిపింది.

# రామగుండం నగరాన్ని 20 29 వరకు అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తాం

ఇప్పటికీ 800 కోట్లతో అభివృద్ధి పనులు- ఎమ్మెల్యే మక్కాన్సింగ్ ప్రత్యేక శ్రద్ధతో పూర్తి చేస్తాం

రామగుండం నగరవాసులందరికీ హోలీ పండుగ శుభాకాంక్షలు - చౌరస్తాలో అంబరాన్ని అంటిన హోలీ సంబరాలు

నగర మేయర్ మహంకాళి స్వామి - డిప్యూటీ మేయర్ పాతపల్లి ఎల్లయ్య యాదవ్

**గోదావరిఖని మార్చి 04 మన నేషన్‌లిస్టు వాయిస్**

రామగుండం నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో గోదావరి ఖని చౌరస్తాలో బుధవారం ఉదయం నిర్వహించిన హోలీ సంబరాలు అంబరాన్నశీటాయి. ఈ సందర్భశీగా రామగుండం నగర మేయర్ మహంకాళి స్వామి ప్రజలందరికీ హోలీ పండుగ శు భాకాంక్షలు తెలిపారు. చిన్నా పెద్దా తేడా లేకుండా కొత్తగా ఎన్నికైన పాలకవర్గం ప్రజలతో మమేకమై పని చేస్తుందని అన్నారు. రామగుండం నగరం 2029 నాటికి సకల సౌకర్యాలతో సంపూర్ణశీగా అభివృద్ధి చెందాలనే లక్ష్యంతో శాసన సభ్యులు ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ పని చేస్తున్నారని అన్నారు. ఇప్పటికే రూ 800 కోట్లతో నగరంలో అనేక అభివృద్ధి పనులు చురుగ్గా కొనసాగుతున్నాయని అన్నారు.ప్రజలందరూ సహకరించి అభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరారు. ఈ సంబరాలలో డిప్యూటీ మేయర్ పాతపెల్లి ఎల్లయ్య,పలువురు కార్పొరేటర్లు, నగర పాలక సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.



# వన్యప్రాణి వేట: ముగ్గురిపై కేసు నమోదు

**మంచిర్యాల జిల్లా మార్చి 04 మన నేషన్‌లిస్టు వాయిస్**

మంచిర్యాల జిల్లా, బెల్లంపల్లిలోని వేమనపల్లి మండలంలో, నీల్వాయి రేంజ్‌కు చెందిన అటవీ అధికారులు మంగళవారం అనుమానితుల ఇళ్లలో సోదాలు నిర్వహించి, వండిన మాంసాన్ని స్వాధీనం చేసుకున్నారు. క్యాతనపల్లి గ్రామ శివారులోని పెద్దవాగు రెవెన్యూ భూమిలో విద్యుత్ తీగలు అమర్చి వన్యప్రాణిని వేటాడినట్లు నిందితులు అంగీకరించారు. ఈ ఘటనపై నెందుగూరి నారాయణ, గురుంద్ల వసంత్, నిక్కురి బాపు అనే ముగ్గురిపై ఔఅశ్రీఃశ్రీఅటవ ౖాతీశ్రీవఙఅశీఅ చాఙ-1972 ప్రకారం కేసు నమోదు చేసి కోర్టుకు తరలించారు. ఈ దాడుల్లో ఎఫ్ఆర్ఓ హాఫీజ?్దీన్, డిఆర్ఓ ప్రమోద్ కుమార్, ఎఫ్‌బిఓ మహిపాల్, నీల్వాయి బేస్ క్యాంప్ సిబ్బంది పాల్గొన్నారు.



# సింగరేణి ఆర్ జీవన్ ఏరియాలో వేసవిలో నీటి ఎద్దడి రాకుండా ముందస్తు ప్రణాళిక

వచ్చే వేసవికాలంలో నీటి ఎద్దడి ఎట్టి పరిస్థితుల్లో ఉండవద్దు

కార్మిక కుటుంబాలకు 24 గంటలు మంచిని సదుపాయం అందిస్తాం

ముందస్తు ప్రణాళికలో భాగంగా ఆర్జీవన్ జిఎం డి లలిత కుమార్ సమీక్ష సమావేశం

**గోదావరిఖని మార్చి 04 మన నేషన్‌లిస్టు వాయిస్**

ఆర్జీ.1. జీ.ఎం. లలిత్ కుమార్ వచ్చే వేసవి నాటికీ తాగు నీరు సరఫరాలో ఇబ్బంది తలెత్తకుండా ఉండడానికి బుధవారం స్థానిక గోదావరి నది వద్ద కల ఇన్టేక్ వెల్ వద్ద నిల్వ నీటిని, పంపులను, వర్షానికి కొట్టుకు పోయిన కట్టలను పునరుద్దరణ చేసే ఏర్పాట్లను పరిశీలించడం జరిగింది. వేసవి కాలం సమీపించడం తో ఆర్జి 1,2,3, అడ్రియాల, సేన్టినరి కాలనీ, 8 ఇంక్లైన్ కాలనీ, విట్టల్ నగర్, గంగనగర్ , అన్ని సింగరేణి ప్రాంతాలు మరియు చుట్టు పక్కల ప్రాంతాలకు నీటి సరఫరా గురించి సమీక్ష నిర్వహించడం జరిగింది.ఈ సందర్బంగా జిఎం మాట్లాడుతూ ప్రతి సంవత్సరశీ సింగరేణి కాలరీస్ నుండి ఏ మాత్రం నీటి ఎద్దడి రాకుండా అందరికి నీళ్ళు అందించడం జరిగింది అని ఈ సంవత్సరశీ కూడా అందరికి నీటిని సరఫరా చేస్తామని దానికి అనుకూలంగా ఈ సారి మేడిపల్లి ఓసి నుండి నీటిని గంగ నగర్ ఫిల్టర్ బెడ్ వద్దకు తీసుకు వచ్చి అక్కడి నుండి పంపింగ్ చేయడం జరుగుతుంది అని మరియు ఓసి5 లో కొత్తగా బోర్లు వేస్తున్నామని ఆ నీటిని ఫైవ్ ఇంక్లైన్ ఫిల్టర్ బెడ్ కి ఏర్పాటు చేస్తున్నామని తెలియ చేసారు. ఈ విధంగా భూగర్భ గనులు, ఓపెన్ కాస్ట్ గనులు మరియు గోదావరి నీళ్ళు అన్ని కలిపి సింగరేణి కాలరీలకు మరియు చుట్టుపక్క ప్రాంతాలకు అందించడం జరుగుతుంది అని తెలియచేసారు. వేసవికాలం దృష్ట్యా అందరు తమ వంతుగా నీటిని పొదుపుగా వాడుకోవాలని విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటు జి.ఎం కి.చంద్రశేకర్, డివై జి.ఎం సివిల్ కేడిఎన్.వరప్రసాద్, మేడిపల్లి ఓసి మేనేజర్ ూా.మల్లికార్జున్ , గుర్తింపు సంఘం డిప్యూటి జెనెరల్ సెక్రటరి మడ్డి ఎల్లయ్య , అధికారులు మరియు సిబ్బంది పాల్గొనడం జరిగింది.





# సైన్స్ ప్రదర్శన





**మన నేషన్‌లిస్టు వాయిస్ (ధర్పల్లి)**

మండల కేంద్రంలో గల లిటిల్ హార్ట్స్ పాఠశాలలో బుధవారం రోజు సైన్స్ ప్రదర్శన (నాలెడ్జ్ పేస్ట్ ) కార్యక్రమాన్ని నిర్వహించారు ప్రదర్శనలో భాగంగా విద్యార్థులు తయారుచేసిన నమూనాలను విద్యార్థుల తల్లిదండ్రులు ఉపాధ్యాయులు తిలకించారు ప్రతి సబ్జెక్టు మరియు తెలుగు హిందీ ఇంగ్లీష్ భాషల్లో విద్యార్థులు తమ ప్రతిభను ప్రదర్శించారు వివిధ రకాలైన ప్రాజెక్టులు మాదిల్స్ రూపంలో ప్రదర్శనలో పెట్టారు విద్యార్థులు నిర్వహించిన సైన్సు ప్రదర్శనను తల్లిదండ్రులు ఆసక్తిగా తిలకించారు విద్యార్థుల్లో మంచి నైపుణ్యం పెంపొందించే విధంగా ఉపాధ్యాయులు కృషి చేశారని ఉపాధ్యాయ బృందాన్ని అభినందించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ బుక అల్లాడి శ్రీకాంత్ డైరెక్టర్ ప్రశాంత్ స్పందన అయూబ్ ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు .





# రేషన్ కార్డుదారులకు గుడ్ న్యూస్..


## 3 నెలల బియ్యం ఒకేసారి పంపిణీ..!!

**అమరావతి మన నేషన్‌లిస్టు వాయిస్**

రేషన్ కార్డు లబ్ధిదారుల విషయంలో కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రాబోయే వేసవి కాలం దృష్ట్యా ఒకేసారి మూడు నెలల సరిపడా రేషన్ బియ్యం లబ్ధిదారులకు పంపిణీ చేయాలని నిర్ణయించింది.ఏప్రిల్, మే, జూన్ ఈ మూడు నెలలకు సంబంధించిన బియ్యం ఏప్రిల్ నెలలోనే పంపిణీ జరిగేలా చూడాలని రాష్ట్రాలకు కేంద్ర పౌర సరఫరాల శాఖ లేఖలు రాసింది. మార్చి మొదటి వారంలోనే ఎండలు మండిపోతున్నాయి. రాబోయే రోజుల్లో ఉష్ణోగ్రతలు భారీగా నమోదయ్యే అవకాశం ఉందని వాతావరణ శాఖ అంచనా వేస్తోంది. ఈ నేపథ్యంలో రాబోయే ఎండలను దృష్టిలో ఉంచుకుని కేంద్ర ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం తీసుకుంది.

**సన్న బియ్యం నిల్వల సామర్థ్యంపై ఆందోళన:**

దేశవ్యాప్తంగా తెలంగాణ రాష్ట్రంలోనే రేషన్ కార్డు లబ్ధిదారులకు సన్నబియ్యం పంపిణీ చేస్తున్నారు. ఒక్కో లబ్ధిదారుడికి నెలకు 6 కిలోల చొప్పున సన్నబియ్యం తెలంగాణ ప్రభుత్వం పంపిణీ చేస్తోంది. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక రాష్ట్రంలో ఫుడ్ సెక్యూరిటీ కార్డుల సంఖ్య పెరిగింది. దాదాపు కోటికి పైగా కార్డులు ఉన్నాయి. ఒకేసారి మూడు నెలలకు సరిపడ కోటా ఇవ్వాలని కేంద్రం సూచించడంతో ఆ మేరకు సరిపడా బియ్యం కోటా నిలువలు, సాధ్యాసాధ్యాలను తెలంగాణ ప్రభుత్వం పరిశీలిస్తోంది.సమస్యలు:ఒకేసారి మూడు నెలల కోటా పంపిణీ చేయాలని కేంద్రం యోచిస్తుండగా గత అనుభవాల దృష్ట్యా అనేక సమస్యలు



సైతం ఎదురయ్యే అవకాశాలు ఉన్నాయి. గతేడాది వర్షాకాలంలో ఒకే దఫా మూడు నెలల కోటాను పంపిణీ చేశారు. ఆ సమయంలో ఇటు లబ్ధిదారులు, రేషన్ డీలర్లు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. మూడు నెలల బియ్యం కోటా ఒకేసారి పంపిణీ చేయడం ద్వారా రవాణా ఛార్జీల ఖర్చు తగ్గనుండటంతోపాటు.. డీలర్లు, హమాలీ కూలీ కలిసొచ్చే అవకాశముంది. కానీ ఆ బియ్యం నిల్వ చేసే సామర్థ్యం లేకపోవడంతో అది డీలర్లకు సమస్యగా మారింది. ఇక మూడు నెలలకు సంబంధించి మూడు ఒక్కో కార్డుదారుడు 3 సార్లు వేలి ముద్ర (థంబ్) వేయాల్సి ఉంది. దీనికి తోడు సర్వస్ సమస్యలతో ఒక్కో కార్డుకు దాదాపు 15-20 నిమిషాల సమయం పట్టే అవకాశం ఉంది. ఈ సమస్యలను అధికారులు పరిష్కరించాల్సి ఉంది.

# యువత ఉపాధి అవకాశాలు పెంచేందుకు ప్రత్యేక చర్యలు





మార్చి 31 నాటికి రాఘవపూర్ లో నిర్మించిన స్త్రీ భవనాన్ని ప్రారంభించాలి

మంథని లో విస్తృతంగా పర్యటించి

జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**పెద్దపల్లి జిల్లా బ్యూరో,మార్చి 04,మన నేషన్‌లిస్టు వాయిస్**

యువత ఉపాధి అవకాశాలు పెంచేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు.బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి మంథని పట్టణంలో విస్తృతంగా పర్యటించారు.మంథనిలోని గంగపురి ప్రాంతంలో ఉన్న ప్రభుత్వ స్థలాన్ని,గౌతమి నగర్ లోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ను,టాస్క్ భవనాన్ని కలెక్టర్ పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ ప్రభుత్వ 99 రోజుల ప్రత్యేక కార్యాచరణ లో భాగంగా టీజిఐఐసి సంస్థ ఆధ్వర్యంలో గార్మెంట్ యూనిట్ల ఏర్పాటు చేసేందుకు వీలుగా 2 ఎకరాలు కేటాయించేందుకు పకడ్బందీగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.టాస్క్ సెంటర్ ద్వారా యువత మంచి శిక్షణ అందించేందుకు వీలుగా మంథని లో సెంటర్ ఏర్పాటు చేశామని,అవసరమైన పక్షంలో మరో భవనానికి కూడా విస్తరించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు.అనంతరం పెద్దపల్లి



మండలం రాఘవపూర్ గ్రామంలో నిర్మిస్తున్న స్త్రీ భవనం పనులను కలెక్టర్ పరిశీలించి పెండింగ్ ఉన్న చిన్న చిన్న పనులు పూర్తిచేసి మార్చి 31 నాటికి ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట మంథని ఆర్డీవో సురేష్,తహసిల్దార్ ఆరిఫోద్దీన్,సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# స్థలాల్లో పిచ్చి మొక్కల తొలగింపు కాల్వ శ్రీరాంపూర్‌లో పరిశుభ్రత చర్యలు

**పెద్దపల్లి జిల్లా, మార్చి 4 (మన నేషన్‌లిస్టు వాయిస్‌ప్రతినిధి):**

పెద్దపల్లి జిల్లా కాల్వ శ్రీరాంపూర్ గ్రామంలోని వివిధ ఖాళీ స్థలాల్లో పెరిగిన పిచ్చి మొక్కలు, చెట్లు తొలగిస్తూ గ్రామపంచాయతీ పాలకవర్గం ప్రత్యేక పరిశుభ్రత కార్యక్రమాన్ని చేపట్టింది. గ్రామాన్ని శుభ్రంగా, ఆరోగ్యవంతంగా ఉంచాలనే లక్ష్యంతో ఈ చర్యలు కొనసాగుతున్నాయి.సర్పంచ్ బంగారి రమేష్ ఆదేశాల మేరకు గ్రామ పరిసరాల్లో ఉన్న ఖాళీ స్థలాలను గుర్తించి అక్కడ పెరిగిన పిచ్చి మొక్కలను తొలగిస్తున్నారు. గత రెండు రోజులుగా చిలువేరు మల్లయ్య కనుకయ్య, కట్కూరి సత్యనారాయణ రెడ్డి, కిషన్ రెడ్డి, రాసకట్ల వెంకటేశ్వర్లు, దబ్బుల ఈశ్వరమ్మలకు చెందిన స్థలాల్లో పరిశుభ్రత పనులు పూర్తిచేశారు. స్థల యజమానులు కూడా స్వచ్ఛందంగా సహకరించడం విశేషం. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ఇంటి పరిసరాల్లో మరియు ఖాళీ ప్రదేశాల్లో పెరిగే పిచ్చి చెట్లు దోమలు, పందులు వంటి జీవులకు ఆశ్రయంగా మారుతాయని తెలిపారు. వాటి వల్ల డెంగ్యూ, మలేరియా వంటి అంటువ్యాధులు వ్యాప్తి చెందే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ప్రజల ఆరోగ్య రక్షణ దృష్ట్యా ముందస్తు చర్యలు తీసుకోవడం అవసరమని పేర్కొన్నారు.ఉపసర్పంచ్ గోలి సుధాకర్ మరియు వార్డు సభ్యులు మాట్లాడుతూ పరిశుభ్రత ఒక నిరంతర ప్రక్రియ అని, ప్రతి ఒక్కరూ తమ ఇళ్ల చుట్టూ మరియు ఖాళీ స్థలాల్లో శుభ్రత పాటించాలని సూచించారు. గ్రామ అభివృద్ధి కోసం ప్రజల సహకారం అత్యంత అవసరమని తెలిపారు.ఈ పరిశుభ్రత కార్యక్రమాలతో గ్రామంలో అంటువ్యాధుల నివారణకు తోడ్పాటు లభిస్తుందని, రాబోయే రోజుల్లో మరిన్ని ప్రాంతాల్లో కూడా ఇలాంటి చర్యలు చేపడతామని పాలకవర్గం వెల్లడించింది.



# పాలకుడిని కాదు - ప్రజా సేవకుడిని

## - ఇతర సర్పంచులకు ఆదర్శం
## - గ్రామంలో పారిశుద్ధ పనులు చేస్తున్న ఆనందాపురం సర్పంచ్ ముర్రం సమ్మయ్య

**మన నేషన్‌లిస్టు వాయిస్ మార్చి 04, పినపాక ప్రతినిధి.**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, అశ్వాపురం మండలం, ఆనందాపురం గ్రామ పంచాయతీ కార్మికులకు గత కొన్ని నెలలుగా జీతాలు చెల్లించని నేపథ్యంలో కార్మికులు విధులు నిర్వహించడానికి రాకపోవడంతో బుధవారం ఇంటింటికి తిరుగుతూ చెత్తను సేకరించి డంపింగ్ యార్డ్ కు తరలిస్తున్న ఆనందాపురం సర్పంచ్ ముర్రం సమయ్య ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ఇప్పటికైనా ప్రభుత్వం మొద్దునిద్ర నుంచి వీడి పంచాయతీ కార్మికులకు జీతపత్యాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. సర్పంచ్ చేస్తున్న పారిశుధ్య కార్యక్రమాలు పట్ల పంచాయతీలోని ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



# సమర్ధవంతునికి ఏ అవకాశం వచ్చినా అద్భుతాలు ఆవిష్కృతం అవుతాయి,దానికి నిదర్శనం మన కరెంటు చెరుకూరి శ్రీనివాస్

**మన నేషన్‌లిస్టు వాయిస్ మార్చి 04, పినపాక ప్రతినిధి.**

ఆయన విధి నిర్వహణ పరిధిలో ఎక్కడ విద్యుత్ సమస్య ఉన్న ఒక్క ఫోన్ కాల్ తో రాత్రి ఐనా పగలైనా అది అర్ధరాత్రి అయినఎంత కష్టతరమైన సమస్యకు ఎదురెళ్లి సమాజానికి నిరంతరం వెలుగులు అందించాలనే అయన లక్ష్యం శిఖరాగ్రామ్. విధి నిర్వహణలో ప్రతి అధికారి శ్రీనివాసు ల ఉండాలి. అంటున్న నేటిజనులు. అతి తక్కువ కాలంలోనే అశ్వాపురంమండలలోని మొండికుంట తో పాటు మరికొన్ని గ్రామపంచాయతీల ప్రజల అభిమానాన్ని సొంతం చేసుకొని తన మన అనే బేధం చూపకుండా తనదైన శైలిలో విధి నిర్వహణ నిర్వహించి అన్ని వర్గాల ప్రజల మన్ననలను పొందుతున్న శ్రీనివాస్. ప్రజల ఆకాంక్ష కోసం శ్రమించే శక్తులకు,వ్యక్తులకు మీడియా ఎప్పుడు సలాం చేస్తుంది....



# జాతీయ కుటుంబ ప్రయోజన పథకానికి అర్హులు దరఖాస్తు చేసుకోవాలి

## - జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**పెద్దపల్లి జిల్లా, మార్చి 4 మన నేషన్‌లిస్టు వాయిస్‌ప్రతినిధి):**




జాతీయ కుటుంబ ప్రయోజన పథకానికి అర్హత కలిగిన కుటుంబాలు తప్పనిసరిగా దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఒక ప్రకటనలో సూచించారు. ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు ఈ పథకం ఎంతో ఉపయోగకరమని ఆయన తెలిపారు.జాతీయ కుటుంబ ప్రయోజన పథకం కింద పేదరేఖకు దిగువన ఉన్న కుటుంబాలలో కుటుంబాన్ని పోషించే ప్రధాన వ్యక్తి 18 నుండి 60 సంవత్సరాల మధ్య వయస్సు కలిగి ఉండి మరణించిన పక్షంలో, ఆ కుటుంబానికి ప్రభుత్వం తరపున రూ.20,000 ఆర్థిక సహాయం అందజేయబడుతుందని వెల్లడించారు. ఈ సహాయం కుటుంబానికి తక్షణ ఉపశమనం కలిగించే ఉద్దేశంతో అందించబడుతుందని పేర్కొన్నారు. అర్హులైన వారు తమ గ్రామ పంచాయతీ కార్యదర్శి, మండల అభివృద్ధి అధికారి కార్యాలయం, తహసీల్దార్ కార్యాలయం వద్ద లేదా అంతర్జాలం ద్వారా దరఖాస్తు సమర్పించుకోవచ్చని తెలిపారు. దరఖాస్తు ప్రక్రియను సులభతరం చేయడానికి సంబంధిత అధికారులు సహకారం అందిస్తారని చెప్పారు.అయితే మరణించిన వ్యక్తి కుటుంబానికి ప్రభుత్వం నుంచి ఇతర ఆర్థిక సహాయం అందకపోయినపుడే ఈ పథకం వర్తిస్తుందని స్పష్టం చేశారు. కాబట్టి అర్హత నిబంధనలు పూర్తిగా పరిశీలించి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.అర్హులైన కుటుంబాలు ఈ అవకాశాన్ని వినియోగించుకుని ప్రభుత్వ సహాయాన్ని పొందాలని జిల్లా కలెక్టర్ కోరారు.

# ఘనంగా స్వామివారి రథోత్సవం, తెప్పోత్సవం వేడుకలు

**గంపలగూడెం, మన నేషన్‌లిస్టు వాయిస్**

ఎన్టీఆర్ జిల్లా, గంపలగూడెం మండలం, నెమలి గ్రామంలో వేం చేసియున్న ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ వేణుగోపాల్ స్వామివారి బ్రహ్మోత్సవాలలో భాగంగా బుధవారం నాడు స్వామివారి రథోత్సవం, తె ప్పోత్సవం వేడుకలు ఘనంగా జరిగినట్లు ఆలయ అసిస్టెంట్ కమిషనర్ శ్రీమతి నేల సంధ్య తెలిపారు. ఉదయం స్వామివారికి సుప్రభాత సేవ, ప్రాత : కాలార్చనలు తదితర విశేష పూజలు జరిగాయి. ఉదయం 8 గంటల 30 నిమిషములకు శ్రీ స్వామి వారు పల్లకి ఉత్సవంగా బయలుదేరి తిరువీధులు వేం చేశారు. రాత్రి 7 గంటలకు శ్రీ వేణుగోపాల స్వామి వారి తె ప్పోత్సవం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ శ్రీమతి కావూరి శశిరేఖ, గ్రామ పెద్దలు బెల్లం మధుసూదన్ రావు, వడ్లమూడి రాజశేఖర్, పామర్తి కొండలరావు, వనమా చిన్న అనంతరామయ్య, అర్చక బృందం, ఆలయ సిబ్బంది, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



# లైన్మెన్ దివాస్ సందర్బంగా ఘన సన్మానం

**మన నేషన్‌లిస్టు వాయిస్ మార్చి 04, పినపాక ప్రతినిధి.**

అశ్వాపురం: మండల కేంద్రంలోని విద్యుత్ ఉపకేంద్రం వద్ద బుధవారం లైన్మెన్ దివాస్ సందర్భంగా విద్యుత్ శాఖలో సేవలందిస్తున్న లైన్మెన్లకు ఘన సన్మానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అశ్వాపురం ఏఈ మణిదీప్ పాల్గొని లైన్మెన్ల సేవలను కొనియాడారు. ఎండలు, వానలు, తుఫానులు అనే తేడా లేకుండా ప్రజలకు నిరంతర విద్యుత్ సరఫరా అందించడంలో లైన్మెన్లు కీలక పాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు. విద్యుత్ అంతరాయాల సమయంలో ప్రాణాలకు తెగించి పనిచేసే లైన్మెన్ల సేవలు అమూల్యమని అన్నారు. వారి కష్టాన్ని గుర్తించి శాలువాలు, పుష్పగుచ్ఛాలతో సన్మానించి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా లైన్మెన్లు మాట్లాడుతూ, ప్రజల సహకారంతో మరింత మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఫోర్ మెన్ శ్రీనివాస్ లైన్మెన్లు సాదిక్ మియా, రహీముద్దీన్, శ్రీనివాస్, చేకూరి శ్రీనివాస్, గుర్రం కృష్ణ, యోగి, కుమార్, సుబ్బారావు, శేఖర్, రాజు విద్యుత్ శాఖ సిబ్బంది, పాల్గొన్నారు.





# హోలీ వేడుకల్లో ఎమ్మెల్యే జిఎంఆర్

**పటాన్ చెరు / మన నేషన్‌లిస్టు వాయిస్:**

హోలీ పర్వదినం పురస్కరించుకొని పటాన్చెరులో నిర్వహించిన హోలీ వేడుకల్లో పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి పాల్గొన్నారు. రంగులు చల్లుకుంటూ శుభాకాంక్షలు తెలియజేశారు. బీరంగూడకు చెందిన కుమవత్ మార్వాడి సమాజం ఆధ్వర్యంలోని బృందం ఎమ్మెల్యే జిఎంఆర్ ను కలిసి తమ సాంప్రదాయ పద్ధతిలో హోలీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ హోలీ పండుగ మనందరి జీవితాలలో ఐక్యత, ప్రేమ, ఆనందం నింపాలని అన్నారు. నియోజకవర్గ ప్రజలందరికీ హోలీ శుభాకాంక్షలు తెలియజేశారు.



# మీర్జంపేటలో హోలీ సంబరాలు ఘనంగా నిర్వహణ

**పెద్దపల్లి జిల్లా, మార్చి 4 (మన నేషన్‌లిస్టు వాయిస్ ప్రతినిధి):**

పెద్దపల్లి జిల్లా మీర్జంపేట గ్రామంలో బుధవారం హోలీ పండుగను గ్రామపంచాయతీ పాలకవర్గం మరియు గ్రామస్తుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. రంగుల పండుగగా ప్రసిద్ధి చెందిన హోలీ సందర్భంగా గ్రామం అంతటా ఆనందోత్సాహాలు వెల్లివిరిశాయి. చిన్నా పెద్దా తేడా లేకుండా గ్రామస్తులు పరస్పరం రంగులు చల్లుకుంటూ స్నేహభావంతో పండుగను జరుపుకున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ పోశాల శైలజ-సదానందం గౌడ్ పాల్గొని గ్రామ ప్రజలకు హోలీ శుభాకాంక్షలు తెలిపారు. గ్రామంలో ఐక్యత, సౌభ్రాతృత్వం మరింత బలపడాలని, ప్రతి ఇంటా సుఖసంతోషాలు నెలకొనాలని ఆకాంక్షించారు. గ్రామాభివృద్ధి కార్యక్రమాల్లో అందరూ భాగస్వాములై కలిసి ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో వార్డు సభ్యులు ఉయ్యాల చంద్రయ్య, ఉయ్యాల రాజసాబ్, కలువల కిషన్ రెడ్డి, పుల్లూరి అన్విత-సాగర్, బొంగోని సరిత-శేషి కుమార్, ఉల్లి రాజమణి-రమేష్, గొర్రె సుమలత-ఉదయ్ కుమార్, గోపు హేమలత-కొమురయ్య, బండ మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు. అలాగే గ్రామస్తులు ఉయ్యాల శ్రీధర్, కేక్కర్లా తిరుపతి, బొడ్డుపెల్లి సాయి కిరణ్, కోడిదల సురేష్, పుల్లూరి ప్రవీణ్ కుమార్, నడిగోతు ఓకేష్, రాజ్ కుమార్, ప్రదీప్ సాయి తదితరులు హాజరై వేడుకలను విజయవంతం చేశారు.పల్లె వాతావరణంలో సంప్రదాయ కార్యక్రమాలతో పాటు యువత ఉత్సాహంగా పాల్గొనడం విశేషంగా నిలిచింది. పాత మనస్పర్ధలను పక్కనపెట్టి స్నేహసౌహార్దాలతో హోలీని జరుపుకోవడం పండుగ ప్రత్యేకతగా నిలిచింది. ఈ విధంగా మీర్జంపేట గ్రామంలో హోలీ సంబరాలు ఆనందోత్సాహాల మధ్య విజయవంతంగా ముగిశాయి.





# సోలార్ పవర్ ప్రచార వాహనం ప్రారంభించిన అడిషనల్ కలెక్టర్

**కరీంనగర్ మన నేషన్‌లిస్టు వాయిస్**

ప్రధానమంత్రి సూర్యఘర్ ముఫ్త్ బిజిలీ యోజన పథకంలో భాగంగా సోలార్ విద్యుత్ అవగాహన ప్రచార వాహనాన్ని అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే కలెక్టరేట్ నుండి ప్రారంభించారు. 'ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక' కార్యక్రమంలో భాగంగా మార్చి 6 నుంచి జూన్ 12 వరకు 99 రోజుల పాటు వివిధ పథకాలపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఇందులో భాగంగా టీఎస్ రెడ్ కో (Telangana State Renewable Energy Development Corporation Limited) ఆధ్వర్యంలో జిల్లాలోని 16 మండలాల పరిధిలో ప్రధానమంత్రి సూర్యఘర్ ముఫ్త్ బిజిలీ యోజన పథకం గురించి అవగాహన కల్పించనున్నారు. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ ఈ పథకం ద్వారా గృహ వినియోగదారులు తమ ఇంటి డాబాపై సోలార్ ప్లాంటు ఏర్పాటు చేసుకొని ప్రతి నెలా 360 యూనిట్ల సోలార్ విద్యుత్ వరకు పొందవచ్చునని సూచించారు. ఈ ప్లాంట్ ఏర్పాటుకు ప్రభుత్వం సబ్సిడీ కల్పించనుందని తెలిపారు. మిగులు విద్యుత్ ను గ్రిడ్ కు ఇస్తూ అదనపు ఆదాయాన్ని కూడా పొందవచ్చని సూచించారు. ఈ పథకాన్ని ప్రజలు వినియోగించుకోవాలని కోరారు.



# విద్యుత్ లైన్మెన్ ల దినోత్సవాన్ని పురస్కరించుకొని శుభాకాంక్షలు తెలియజేసిన వడ్డెబోయిన

**ఖమ్మం బ్యూరో మన నేషన్‌లిస్టు వాయిస్‌మార్చి 04**

తెలంగాణ విద్యుత్ లైన్మెన్ ల దినోత్సవం సందర్భంగా టౌన్ 5 సబ్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న సిబ్బంది అందరికి ఏ డి ఇ నాగార్జున ఎఇ తిరుపయ్య లైన్మెన్ల అందరికి సన్మానం చేసి విద్యుత్ లో నిరంతరం పని చేస్తున్న కార్మికులు అందరికి సర్టిఫికెట్ ప్రదానం చేశారు.ఈ సందర్భంగా వడ్డెబోయిన మాట్లాడుతూ 25వ డివిజన్ లోగల పలు విద్యుత్ డివిజన్ సంబంధించి వివిధ కూడలల్లో నిరంతరం ఎప్పుడు కరెంటు పోయిన సరే చీకట్లో మగ్గుతున్న ఇళ్లలో మళ్ళీ కరెంటు వచ్చినప్పుడు అక్కడి ప్రజల ముఖాల్లో కనిపించే ఆనందం వారి కళ్ళలో కనిపించే కృతజ్ఞత చూస్తుంటే వారి అలసట అంతపోయి ఆ తృప్తి ముందు ఏ అవార్డ్ సాటి రాదు అని అన్నారు ఈ కార్యక్రమంలో సబ్ ఇంజనీర్ అనూష ఫణి కుమార్ లైన్ ఇన్స్పెక్టర్ టౌన్ 5 స్టాఫ్ 25వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దాసరి పూర్ణ విద్యుత్ సంఘం నాయకులు వల్లాల యుగంధర్ తదితరులు అందరికి శుభాకాంక్షలు తెలిపారు



# రోడ్డు ప్రమాద బాదితులను కాపాడితే రహ్ వీర్ పథకం ద్వారా రూ.25 వేల పారితోషికం - ఎస్పి అశోక్ కుమార్

**మన నేషన్‌లిస్టు వాయిస్ బ్యూరో జగిత్యాల్ న్యూస్ (మార్చ్ 04):**




రోడ్డు ప్రమాదాల సమయంలో గాయపడిన వారికి తక్షణ సహాయం అందించి వారి ప్రాణాలను కాపాడే బాధ్యతగల పౌరులను (గుడ్ సమారిటన్స్) ప్రోత్సహించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన “రహ్ వీర్ పథకం” ద్వారా రూ.25,000/- నగదు పారితోషికం మరియు ప్రశంసా పత్రం అందజేయబడుతుందని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపిఎస్ తెలిపారు. దేశవ్యాప్తంగా ప్రతి సంవత్సరం వేల సంఖ్యలో రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని, ప్రమాదం జరిగిన తొలి గంటను “గోల్డెన్ అవర్”గా పరిగణిస్తారని ఈ సమయంలో బాధితులకు సమయానికి వైద్య సహాయం అందితే అనేక ప్రాణాలు రక్షించవచ్చని పేర్కొన్నారు. కానీ కొంతమంది పౌరులు పోలీస్ కేసులు ఉండొచ్చనే భయంతో గాయపడిన వారికి సహాయం చేయడానికి వెనుకంజ వేస్తున్నారని ఈ భయాలను తొలగించేందుకు కేంద్ర ప్రభుత్వం “రహ్ వీర్ పథకం”ను అమలు చేస్తోందని తెలిపారు. ఈ పథకం ప్రకారం రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తిని వెంటనే సమీప ఆసుపత్రికి తరలించి ప్రాణాలను కాపాడిన వారికి ప్రభుత్వం రూ.25 వేల నగదు ప్రోత్సాహంతో పాటు ప్రశంసా పత్రం అందజేస్తుంది. సహాయం చేసిన వ్యక్తిపై ఎలాంటి చట్టపరమైన ఇబ్బందులు ఉండవని స్పష్టం చేశారు.రోడ్డు ప్రమాదం జరిగిన వెంటనే 108 అంబులెన్స్ సేవలకు సమాచారం ఇవ్వాలని, సమీపంలోని ప్రభుత్వ లేదా ప్రైవేట్ ఆసుపత్రికి గాయపడిన వారిని తరలించాలని సూచించారు. ప్రతి పౌరుడు బాధ్యతగా వ్యవహరించి ప్రాణాలను కాపాడే కార్యంలో భాగస్వామి కావాలని కోరారు.

# ప్రజల మనసుల్లో చిరస్థాయిగా నిలిచిన ప్రజానాయకుడు

### రామ్ రెడ్డి వెంకట్ రెడ్డి వర్ధంతి సందర్భంగా ఆయనకు మా ఘన నివాళులు

**ఖమ్మం బ్యూరో మన నేషన్‌లిస్టు వాయిస్ మార్చి 04**

ఆయన రాజకీయ జీవితం నిష్కల్మషత, నిజాయితీకి ప్రతీక.గ్రామ అభివృద్ధి, సామాజిక న్యాయం కోసం ఆయన చేసిన సేవలు చిరస్మరణీయం.సాధారణ ప్రజల సమస్యలను తన సమస్యలుగా భావించి పరిష్కరించేందుకు కృషి చేసిన నేత. ఆయన మాటల్లో స్పష్టత, పనిలో నిబద్ధత ఉండేది.ప్రజల హృదయాలలో చిరస్థాయిగా నిలిచిపోయే మహోన్నత వ్యక్తిత్వం ఆయనది.ఆయన ఆశయాలను కొనసాగించడం మన అందరి బాధ్యత.ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని దేవుని ప్రార్థిస్తున్నాము. మాజీ ఎంపీటీసీ నల్లమోతు లక్ష్మయ్య పింజరమడుగు కామేపల్లి మండలం







# ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే పేషెంట్లకు మెరుగైన వైద్య చికిత్స అందించాలి

## జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి

**మన నేషన్‌లిస్టు వాయిస్‌యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో మార్చి 04**

యాదాద్రి భువనగిరి జిల్లా బుధవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లడుతూ ఆసుపత్రిలోని ఎన్ని విభాగాలు ఉన్నాయని, ఎంత మంది డాక్టర్ లు ఉన్నారని,ఎంత మంది సిబ్బంది ఉన్నారని సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు.ప్రతిరోజు సగటున ఎంతమంది ఇన్ పేషెంట్ గా అడ్మిట్ అవుతున్నారని తెలుసు కున్నారు.ఆసుపత్రిలో ఉన్న వార్డు లను కలియ తిరిగారు,ఇన్ పేషెంట్ తో కలెక్టర్ మాట్లాడుతూ వైద్య సిబ్బంది మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నారా, మంచి ఆహారం పెడుతున్నారా అని ఆరా తీశారు.రోగులకు అందిస్తున్న వైద్య సేవలు,అందుబాటులో ఉన్న సదుపాయాలను పరిశీలించారు.అవసరమైన ఔషధాలు అన్ని అందుబాటులో ఉన్నాయా అని ఆరా తీశారు.గడువు ముగిసిన మందులను చెక్ చేయాలన్నారు.పేషెంట్లకు మందులు ఇచ్చే ముందు ఒకటికి రెండుసార్లు చెక్ చేయాలి అన్నారు.పేషంట్లకి అవసరమైన అన్ని రకాల మందులు అందుబాటులో ఉంచాలన్నారు.ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే గర్భిణీ స్త్రీలకు వివిధ రకాల టెస్టులను ప్రభుత్వ ఆసుపత్రిలోనే చేయాలన్నారు.గర్భిణీ స్త్రీలకు మెరుగైన వైద్యం అందించాలన్నారు.ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాల సంఖ్య పెంచాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల పట్ల ప్రజల్లో నమ్మకాన్ని పెంపొందించాలని,సమయ పాలన పాటించాలని సూచించారు.ఆసుపత్రికి వచ్చే రోగులకు హెల్త్ ప్రొఫైల్ చెక్ చేయాలన్నారు.విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని, వైద్యులు,సిబ్బంది అందరూ అంకితభావంతో బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని అన్నారు. ఆసుపత్రిలోని అన్ని విభాగాలను,పరిసరాలను పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. జీ జీ.హెచ్ లో నిర్మాణంలో అదనపు గదుల నిర్మాణ పనులను కలెక్టర్ పరిశీలించారు.నిర్మాణం పనులను త్వరగా పూర్తి చేయాలి అన్నారు. అవసరమైన ఫర్నిచర్ కోసం ప్రతిపాదనలు పంపాలన్నారు ఈ కార్యక్రమం లో కలెక్టర్ వెంట ఆసుపత్రి సూపర్డెంట్ పాండు నాయక్,డాక్టర్స్ సిబ్బంది,సంబంధిత అధికారులు పాల్గొన్నారు.






# ట్రేడ్ లైసెన్స్ ఫీజులు, వివిధ లైసెన్స్ ఫీజులు మరియు ప్రకటనల ఫీజులు సకాలంలోచెల్లించి మున్సిపల్ కు సహకరించగలరు

**మన నేషన్‌లిస్టు వాయిస్‌జిల్లా ప్రతినిధి మార్చి 4**

సిరిసిల్ల మున్సిపాలిటీ పరిధిలోని గృహ యజమానులు మరియు వాణిజ్య గృహ యజమానులకు తెలియజేయునది ఏమనగా, ఆస్తి పన్ను (ప్రాపర్టీ టాక్స్ ), ట్రేడ్ లైసెన్స్ ఫీజులు, వివిధ లైసెన్స్ ఫీజులు మరియు ప్రకటనల (అడ్వర్టిసేమెంట్స్ ) ఫీజులు సకాలంలో చెల్లించి పట్టణ అభివృద్ధికి సహకరించవలసిందిగా కమిషనర్ గారు విజ్ఞప్తి చేశారు. పట్టణ అభివృద్ధి, పారిశుద్ధ్యం, తాగునీటి సరఫరా, వీధి దీపాల నిర్వహణ, డ్రైనేజ్ వ్యవస్థ బలోపేతం వంటి అభివృద్ధి కార్యక్రమాలు పన్నుల ద్వారా లభించే ఆదాయంతోనే నిర్వహించబడుతున్నాయి. అందువల్ల ప్రతి పన్నుదారుడు తన బాధ్యతగా భావించి బకాయిలు లేకుండా తక్షణమే చెల్లింపులు పూర్తి చేయవలసిందిగా కోరడమైనది. ప్రస్తుతం పురపాలక సిబ్బంది మొత్తం పన్నుల వసూళ్లలో నిమగ్నమై, ఇంటింటి సేకరణ, ఫీల్డ్ సందర్శనలు నిర్వహిస్తూ లక్ష్య సాధనకు కృషి చేస్తున్నారు. పట్టణ ప్రజలు సహకరించి సకాలంలో పన్నులు చెల్లించగలరని ఆశిస్తున్నామని కమిషనర్ తెలిపారు.



# కేజీబీవీ విద్యార్థులతో భోజనం చేసిన కలెక్టర్ గరిమ అగ్రవాల్

## బోయినపల్లి కేజీబీవీ ఆకస్మిక తనిఖీ

**మన నేషన్‌లిస్టు వాయిస్‌జిల్లా ప్రతినిధి మార్చి 4**

బోయినపల్లి కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ) ను కలెక్టర్ గరిమ అగ్రవాల్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. కిచెన్, వంట గది, బియ్యం, పప్పులు, గుడ్లు ఇతర ఆహార పదార్థాలను పరిశీలించారు. మధ్యాహ్న భోజన సమయం కావడంతో మెనూ పరిశీలించి.. కలెక్టర్ ప్లేట్ తీసుకొని భోజనం తీసుకుని విద్యార్థులతో కలిసి కింద కూర్చొని తిన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడారు. మెనూ ప్రకారం భోజనం పెడుతున్నారా? అని ఆరా తీశారు. తింటున్న ఆహారంలో విటమిన్లు, ప్రోటీన్లు, కార్బోహైడ్రేడ్స్ ఏమి ఉన్నాయో ప్రశ్నించారు? రోజూ ఎంత పరిమాణంలో తీసుకోవాలి.. విద్యార్థులు వార్షిక పరీక్షలకు ఎలా సిద్ధం అవుతున్నారని ప్రశ్నించారు? ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని ఆరా తీశారు. అనంతరం విద్యాలయం పై అంతస్తులో నిర్మిస్తున్న గదులు, టాయిలెట్లు ఇతర పనులపై ఉపాధ్యాయుల నుంచి కలెక్టర్ వివరాలు తెలుసుకున్నారు. పదో తరగతి, ఇతర తరగతుల విద్యార్థులు ప్రతి సబ్జెక్ట్ కు సంబంధించి అన్ని పాఠాలు చదవాలి.. రాయాలి అని సూచించారు. సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలని, లక్ష్యం నిర్దేశించుకొని ముందుకు వెళ్లాలని పిలుపు ఇచ్చారు. ఉద్యోగం లేదా వృత్తిలో స్థిరపడిన తర్వాత మిగతా విషయాలు ఆలోచించాలని దిశానిర్దేశం చేశారు.



# మున్సిపల్ చేర్మెన్ గా రెండవ సారి పదవి చేపట్టిన శుభ సందర్భంగా శాలువాతో సత్కరించి పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలిపిన దంత వైద్యులు

**మన నేషన్‌లిస్టు వాయిస్‌జిల్లా ప్రతినిధి మార్చి 4**

రాజన్న సిరిసిల్ల జిల్లా దంత వైద్యుల అసోసియేషన్ వారు సిరిసిల్ల పురపాలక సంఘం అధ్యక్షురాలుగా శ్రీమతి జిందం కళ చక్రపాణి రెండోసారి మున్సిపల్ చైర్పర్సన్ పదవి చేపట్టిన సందర్భంగా మర్యాదపూర్వకంగా వారిని కలిసి శాలువాతో సత్కరించి పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలుపుతూ హోలీ శుభాకాంక్షలు కూడా తెలియజేశారు .



# త్రివేణి లో ఘనంగా ఫన్ ఫెస్ట్

**ఖమ్మం బ్యూరో మన నేషన్‌లిస్టు వాయిస్**

స్థానిక విద్యాసంస్థ త్రివేణి టాలెంట్ స్కూల్లో 6వ తరగతి నుండి 8వ తరగతి విద్యార్థులకు ఫన్ ఫెస్ట్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు...ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా డాక్టర్ కూరపాటి ప్రదీప్ పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ గమ్యం చేరే వరకూ సోషల్ మీడియా కి దూరంగా ఉండాలని,ప్రతి ఒక్కరూ ఒక లక్ష్యాన్ని పెట్టుకుని అది నెరవేరే వరకూ విశ్రమించకుండా ప్రయత్నించాలని పిలుపునిచ్చారు. సభాధ్యక్షత వహించిన కృష్ణవేణి త్రివేణి విద్యాసంస్థల డైరెక్టర్. యార్లగడ్డ వెంకటేశ్వర్ రావు మాట్లాడుతూ పిల్లలందరూ వ్యక్తిగత క్రమశిక్షణ కలిగిఉండాలని అప్పుడే వారు కోరుకున్న గమ్యాన్ని చేరుకుంటారని,.పిల్లలకి ఈ ఫన్ ఫెస్ట్ లాంటి వినూత్న కార్యక్రమాలు నిర్వహిస్తూ వాళ్లలో ఉన్న సృజనాత్మకతను వెలికి తీయడం లో త్రివేణి ఎప్పుడూ ముందు ఉంటుందని తెలియజేశారు. అదేవిధంగా విద్యార్థిని విద్యార్థులకు అకాడమిక్ ఎక్సలెంట్ అవార్డులు, అత్యుత్తమ హాజరు కలిగిన విద్యార్థులకుమమెంటోస్ ఇచ్చి అభినందించారు. తదనంతరం విద్యార్థులు ప్రదర్శించిన నృత్య గీతాలు ఆహుతులను అలరించాయి.పిల్లల ప్రదర్శనలను తిలకించి తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్, సి ఆర్ ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ, సి ఓ అడ్మిన్ అప్పారావు, వైస్ ప్రిన్సిపాల్ ముస్తఫా, స్వప్న క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్ మరియు ట్రాన్స్పోర్ట్ ఇంచార్జి సందీప్, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.







# ఎందుకు మే మంటే అంత చిన్న చూపు

**మన నేషన్‌లిస్టు వాయిస్‌జిల్లా ప్రతినిధి మార్చి 4**

సిరిసిల్ల మున్సిపాలిటీ పరిధిలోని 10వ వార్డు చిన్న బోనాల నివాసి రేగుల యాదగిరి , ఎల్లారెడ్డి పేట మండలం రాగట్లపల్లి సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో దుర్మరణం చెందడం అత్యంత విషాదకరంవారి పార్థివ దేహాన్ని స్వగ్రామానికి తీసుకువచ్చి అంత్యక్రియలు నిర్వహించాల్సి వచ్చింది. అయితే అత్యంతబాధాకరమైన విషయం ఏమిటంటే ఎన్నిసార్లు మున్సిపల్ అధికారులకు & సిబ్బందికి విన్నవించినప్పటికీ వైకుంఠ రథంఅందుబాటులోకి రాలేదు.ఒక కుటుంబం దుఃఖంలో మునిగిపోయిన సమయంలో, కనీస మౌలిక సదుపాయం కూడా అందకపోవడం ఎంతవరకు సమంజసం?ట్రాక్టర్ లో పార్థివ దేహాన్ని తీసుకెళ్లి అంత్యక్రియలు నిర్వహించాల్సి రావడం అత్యంత దురదృష్టకరం మేము మున్సిపాలిటీకి పన్నులు కట్టడం లేదాలి?లేక ఈ పట్టణానికి చెందిన పౌరులు కాదా? మేమంటే మీకు ఎందుకంత చిన్నచూపు మా గ్రామాలను మున్సిపాలిటీ పరిధిలో బలవంతంగా విలీనం చేసి ఎందుకు ఇలాంటి నిర్లక్ష్యం చేస్తున్నారు ?ఈ సంఘటన నేపథ్యంలో సిరిసిల్ల మున్సిపాలిటీ పాలకవర్గం మరియు అధికారులను వెంటనే స్పందించమని మనవి చేస్తున్నాం మా విలీన గ్రామాలకు ప్రత్యేకంగా ఒక వైకుంఠ రథాన్ని ఏర్పాటు చేయాలి భవిష్యత్తులో ఇలాంటి విషాద సమయంలో ఎవరూ ఇబ్బంది పడకుండా తక్షణ చర్యలు తీసుకోవాలి మరణం ముందు అందరూ సమానం అంత్యక్రియల సమయంలో కనీస గౌరవం అందించడం మున్సిపాలిటీ బాధ్యతఈ విజ్ఞప్తిని పరిగణించి వెంటనే చర్యలు తీసుకోవాలని కోరుతున్నాం అదే విదంగా 101 రూపాయలకే దహన



సంస్కారాలు మాకు కూడా వర్తింపజేయాలి.... మావార్డు పరిధిలో కూడా ఒక స్మశాన వాటిక నిర్మించాలని 10వ వార్డు చిన్న బోనాలమాజీ కౌన్సిలర్ బోల్గం నాగరాజు ఆవేదన వ్యక్తం చేశారు.

# ఇఫ్తార్ విందులో పాల్గొన్న బిఆర్ఎస్ నాయకులు

## అధిక సంఖ్యలో పాల్గొన్న ముస్లిం సోదరులు

**మన నేషన్‌లిస్టు వాయిస్ మార్చి 04, పినపాక ప్రతినిధి.**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, అశ్వాపురం మండల కేంద్రంలోని జామా మసీదులో బుధవారం రంజాన్ పండుగను పురస్కరించుకొని బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ( ఫ్రూట్స్)ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మతసామరస్యానికి ప్రతీక అయిన ఈ పవిత్ర రంజాన్ మాసంలో ఖురాను అవతరించిన శుభ సందర్భంగా ముస్లిం సోదరులు రంజాన్ మాసాన్ని అత్యంత పవిత్రంగా భక్తిశ్రద్ధలతో కటోరమైన ఉపవాస దీక్షను చేపడుతారు. ఈ దీక్ష వలన ఎదుటి వారి ఆకలి బాధను తెలుసుకొని వారికి సహాయ,సహకారాలు, అందించడంతో పాటు, విరివిగా దానధర్మాలు చేయడం తోటి వారి పట్ల దయ, జాలి, కరుణ చూపించి మహమ్మద్ ప్రవక్త సూచించిన సద్ మార్గాలలో భాగంగా ఐదు పూటల నమాజు జకాత్ , ఫిత్రా, హజ్ యాత్ర వంటి పలు అంశాలను చేపట్టం వలన ఖురాను వినడం వలన ముస్లింలు మంచి ప్రవర్తనతో ఇతరుల పట్ల సోదర భావంతో మెలుగుతారని, కటోరమైన ఈ దీక్ష ఉదయం సహారి తో మొదలయ్యి సాయంత్రం ఇఫ్తార్ తో ముగిస్తారు. ఉపవాస దీక్షలో ప్రతి ఒక్క ముస్లిం సోదరుడు కనీసం మంచినీరు కూడా తాగకుండా ఉమ్మిని సైతం మింగకుండా అత్యంత భక్తి, శ్రద్ధలతో నియమ, నిబంధనలతో కఠోరమైన ఉపవాస దీక్షను నిర్వహిస్తారు. ఇంతటి పవిత్రమైన రంజాన్ మాసాన్ని ముస్లింలందరూ సుఖ సంతోషాలతో జరుపుకోవాలని ముందుగా రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో.... బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కోడి అమరేందర్ యాదవ్, సీనియర్ నాయకులు కందుల కృష్ణార్జునరావు, సూది రెడ్డి గోపిరెడ్డి, తూము రాఘవులు, భూక్య చందూలాల్, గద్దల రామకృష్ణ, తుర్రం సమ్మయ్య, దేవబోయిన మహేష్, కాట్రాజ్ రాంప్రసాద్, గజ్జి మనోజ్, జామా మసీద్ కమిటీ సభ్యులు, మత పెద్దలు, మత గురువులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరయ్యారు.





# ఈ ఆర్ సీ చైర్మెన్ కు స్వాగతం పలికిన కలెక్టర్, ఎస్పీ

**మన నేషన్‌లిస్టు వాయిస్ జిల్లా ప్రతినిధి మార్చి 4**

జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో తెలంగాణ ఈ ఆర్ సీ బుధవారం నిర్వహించిన బహిరంగ విచారణకు హాజరైన తెలంగాణ ఈ ఆర్ సీ చైర్మెన్ డాక్టర్ జస్టిస్ డీ నాగార్జున, కే రఘు, ఈ ఆర్ సీ టెక్నికల్ విభాగం సభ్యుడు, సీ హెచ్ శ్రీనివాస్ రావు, ఈ ఆర్ సీ ఫైనాన్స్ విభాగం సభ్యులకు కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గితే, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారికి పుష్పగుచ్ఛం అందజేసారు. కార్యక్రమంలో సెస్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# అంగన్వాడీ కేంద్రంలో అక్షరాభ్యాసం

## పాల్గొన్న సర్పంచ్ కల్వకుంట్ల ఉపేందర్ రెడ్డి

**మన నేషన్‌లిస్టు వాయిస్‌యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో మార్చి 04**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గం ఆత్మకూర్(యం) మండలం సర్వేపల్లి గ్రామంలో అంగన్వాడీ కేంద్రంలో బుధవారం నిర్వహించిన అక్షరాభ్యాసం కార్యక్రమంలో సర్పంచ్ కల్వకుంట్ల ఉపేందర్ రెడ్డి పాల్గొన్నారు.అనంతరం చిన్న పిల్లల చేత అక్షరాభ్యాసం చేయించారు. అలాగే ఆరోగ్య లక్ష్మి కమిటీ చేత సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పిల్లలకు,గర్భిణీలకు,పాలిచ్చే తల్లులకు అంగన్వాడి కేంద్రం ద్వారా వచ్చే పౌష్టికాహార సరుకులను అందజేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్.పొనగాని అండాలు,ఆశా కార్యకర్త సుంకిశాల లావణ్య,ఆయా సుంకిశాల రజిత,ఉపసర్పంచ్ ఏశ బోయిన వెంకటేష్,ఆరోగ్య లక్ష్మి కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.




# శ్రీ లక్ష్మీనరసింహస్వామి కళ్యాణ మహోత్సవానికి విచ్చేసిన - ప్రభుత్వ విప్

**మన నేషన్‌లిస్టు వాయిస్‌యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో మార్చి 04**



యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గం ఆత్మకూర్(యం) మండలం సారగండ్ల గూడెం గ్రామంలో శ్రీ లక్ష్మి నరసింహస్వామి కళ్యాణ మహోత్సవానికి వాటర్ ప్లాంట్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామంలో ఏ సమస్య ఉన్న నా దృష్టికి తీసుకురండి గ్రామం అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ సారగండ్ల చంద్రయ్య,ఉప సర్పంచ్ యాదగిరి, సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షులు కల్వకుంట్ల ఉపేందర్ రెడ్డి,వార్డు మెంబర్స్ స్వాతి,సోమక్క,రాఘవేందర్ రెడ్డి,కాంగ్రెస్ నాయకులు సారగండ్ల నరేష్ కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మండల నాయకులు మాజీ ఎంపీపీ,వైస్ ఎంపీపీ,వివిధ గ్రామాల సర్పంచులు మాజీ ఎంపిటిసిలు,సర్పంచులు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# గుండాల బతుకమ్మ ఘాట్ అభివృద్ధి

## - గుండాల ఊర చెరువు పై మినీ ట్యాంక్ బండ్, లైటింగ్ ఏర్పాటుకు కృషి చేస్తున్న పినపాక శాసనసభ్యులు శ్రీ పాయం వెంకటేశ్వర్లు

**మన నేషన్‌లిస్టు వాయిస్ మార్చి 04 పినపాక ప్రతినిధి.**

గుండాల మండల కేంద్రంలో ఉన్న బతుకమ్మ ఘాటును అభివృద్ధి చేయుటకు అదేవిధంగా గుండాల ఊర చెరువు పై మినీ ట్యాంక్ బండ్ ,లైటింగ్ ఏర్పాటు కోసం పినపాక శాసనసభ్యులు శ్రీ పాయ వెంకటేశ్వర్లు గత ఎన్నికల్లో హామీ ఇచ్చారు. యం ఎల్ ఏ ఆదేశాల మేరకు బుధవారం మండల కేంద్రానికి ఇరిగేషన్ డి ఈ సంపతి వెంకటేష్, ఏఈ పృధ్వి లతోపాటు వారి బృందం గురువారం గుండాల ఊర చెరువు కట్టను, బతుకమ్మ ఘాటును సర్వే చేశారు. త్వరలో గుండాల మండల కేంద్రంలో మినీ ట్యాంక్ బండ్, లైటింగ్ నిర్మాణం చేస్తూ బతుకమ్మ ఘాట్ ను అభివృద్ధి చేసి మండలంలోని మహిళలకు, యువతి, యువకులకు అహలదకరమైన వాతావరణం అందించుటకు తను ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం వీటి నిర్మాణాలకు కృషి చేస్తున్నారు. నియోజకవర్గంలోని మారుమూల మండలమైన గుండాల మండలంలోని పలు అభివృద్ధి కార్యక్రమాలు తన నాయకత్వంలో జరుగుతున్నాయి. ఆదివాసి గిరిజన, వెనుకబడిన ప్రజలకు అభివృద్ధి ఫలాలు అందించడానికి మండల సమగ్ర అభివృద్ధికై విరామం లేకుండా పనిచేస్తూ ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో పి వి ఆర్ – పి ఎస్ ఆర్ మండల కోఆర్డినేటర్ ఎస్కే ఖదీర్, కాంగ్రెస్ పార్టీ కారోబార్ తవిడిశెట్టి నాగరాజు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# ఆర్.బి నగర్ లో ఘనంగా రంగోలి వేడుకలు

## సంక్షేమ సంఘం అధ్యక్షుడు విజయ్ కుమార్ ఆధ్వర్యంలో హోలీ సంబరాలు

**శంషాబాద్. మార్చ్ 4. మన నేషన్‌లిస్టు వాయిస్**

గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని శంషాబాద్ సర్కిల్ ఆర్ బి నగర్ లో బుధవారం హోలీ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఆర్.బి నగర్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు విజయ్ కుమార్ ఆధ్వర్యంలో సోమవారం సాయంత్రం కామ దహనం చేశారు. సంక్షేమ సంఘం సభ్యులతోపాటు కాలనీ ప్రముఖులందరూ కామ దహన కార్యక్రమంలో పాల్గొన్నారు. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రత్యేకగా జరుపుకునే రంగోలి వేడుకలను బుధవారం నిర్వహించారు . సంక్షేమ సంఘం సభ్యులందరూ ఉదయం హనుమాన్ దేవాలయం వద్ద గుమి గూడారు . ఒకరిపై ఒకరు రంగులు జల్లుకుంటూ సరదాగా ఉత్సాహంగా కాలనీలో తిరుగుతూ హోలీ వేడుకల్లో పాల్గొన్నారు. యువకులు వయసుమాలిన వారు అనే తేడా లేకుండా అందరూ కలిసికట్టుగా కేరింతలు కొడుతూ హోలీ వేడుకలు నిర్వహించారు. ఒకరికొకరు హోలీ శుభాకాంక్షలు తెలుపుకుంటూ కాలనీ మొత్తం కలియతిరిగారు.



# పెద్ద తూప్రా తండాలో సర్పంచ్ బిక్యా నాయక్ ఆధ్వర్యంలో హోలీ సంబరాలు

**శంషాబాద్. మార్చి 4. మన నేషన్‌లిస్టు వాయిస్.**

శంషాబాద్ మండలంలోని పెద్ద తూప్రా తండా లొ హోలీ వేడుకలు ఘనంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ బిక్యా నాయక్ ఆధ్వర్యంలో చిన్న పెద్ద అందరు కలిసి హోలీ సంబరాలు ఆనందంగా జరుపుకున్నారు. ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో భారీ మెజార్టీతో విజయం సాధించిన బిక్యా నాయక్ ఉప సర్పంచ్ పంచాయతీ సభ్యులు కలసి రంగోలి వేడుకలను గతంలో ఎన్నడూ లేని విధంగా ఉత్సాహంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా బిక్యా నాయక్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా సోదర భావంతో కులాలకు అతీతంగా కేరింతలు కొడుతూ జరుపుకునే హోలీ ఒక మరపురాని పండగ అని అన్నారు. హోలీ రోజు చిన్న పెద్ద ముసలి ముతక అందరూ కలిసికట్టుగా సంబరాలు చేసుకోవడం అనాదిగా వస్తున్నదని అన్నారు . అందరిలో ఉత్సాహం నింపే రంగోలి వేడుకలు సంతోషంగా శాంతియుతంగా జరుపుకోవడం ఎంతో సంతోషించదగ్గ విషయమని అన్నారు. గ్రామ ప్రజలతోపాటు శంషాబాద్ మండల ప్రజలకు అధికారులకు ప్రజాప్రతినిధులకు బిక్యా నాయక్ హోలీ శుభాకాంక్షలు తెలిపారు .



# విద్యార్థులకు ప్రత్యక్ష పని అనుభవం అవసరం - ప్రిన్సిపాల్ రామారావు

**హుజూర్ నగర్:మన నేషన్‌లిస్టు వాయిస్**

డిగ్రీ విద్యార్థులకు పారిశ్రామిక పర్యటన ప్రత్యక్ష పని అనుభవాన్ని, సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిస్తుందని హుజూర్ నగర్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ఎస్ రామారావు గారు అన్నారు . బుధవారం హుజూర్ నగర్ డిగ్రీ కాలేజీ ఆర్థిక శాస్త్ర విద్యార్థులకు మార్కెట్ కమిటీ , గోదాము లు నిర్వహణ పై అవగాహన కల్పించారు . పట్టణంలోని మార్కెట్ కమిటీ లో రైతులనుంచి ధాన్యం కొనుగోళ్ళు , గోదాముల నిర్వహణ ,రైతు బంధు పథకం గురించి వివరించారు . మార్కెట్ కమిటీ చైర్పర్సన్ రాధిక అరుణ్ కుమార్ దేశ్ ముఖ్ విద్యార్థులతో మాట్లాడుతూ పారిశ్రామిక పర్యటన లు తరగతి గదిలో నేర్చుకున్న అంశాలను వాస్తవంగా స్థానిక పరిస్థితులు మరియు నిర్వహణ పద్ధతులతో పోల్చి చూసుకోవడానికి సహాయపడుతుందన్నారు , తద్వారా విద్యార్థుల నైపుణ్యాలు పెంపొందటానికి,భవిష్యత్ లో హాజరయ్యే పోటీ పరీక్షలకు మంచి మార్కులు సాధించడానికి ఎంతగానో దోహదపడతాయని అన్నారు . ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ లు కోతి సంపత్ రెడ్డి, సులువ చంద్ర శేఖర్, దగ్గుపాటి బాబు రావు , మార్కెట్ కమిటీ సెక్రటరీ ఆర్ సంతోష్ కుమార్, గ్రేడ్ టు సెక్రటరీ ఎం ఏ ఘని , సూపర్ వైజర్ నవీన్ కుమార్ కార్యాలయ సిబ్బంది , కళాశాల సిబ్బంది క్రాంతి కుమార్, సైదా నాయక్ తదితరులు పాల్గొన్నారు.






# మార్చి 6 నుండి జూన్ 12 వరకు నిర్వహించే ప్రజా పాలన

## - ప్రగతి ప్రణాళిక" కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి

**మన నేషన్‌లిస్టు వాయిస్‌యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో మార్చి 04**

యాదాద్రి భువనగిరి జిల్లా బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో కలెక్టర్,స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు,రెవిన్యూ అదనపు కలెక్టర్ వెంకా రెడ్డి వివిధ శాఖల జిల్లా అధికారులతో కలెక్టర్ సమావేశం ఏర్పాటు చేసి దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లడుతూ 99 రోజులకు యాక్షన్ ప్లాన్ తయారు చేయాలన్నారు.ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకుని వెళ్లాలి అన్నారు.ఇందుకు అవసరమైన చర్యలు తీసుకునేందుకు పూర్తి నివేదికలు తయారు చేయాలన్నారు.శానిటేషన్, పెండింగ్ ఫైల్స్,రెవిన్యూ శాఖ లో పెండింగ్ ఫైల్స్, హెల్త్, హౌసింగ్,ఎడ్యుకేషన్, అంగన్వాడీ,అగ్రికల్చర్, హాస్టల్,ధాన్యం కొనుగోలు, వంటి వివిధ శాఖల అధికారులు విధి విధానాలు ప్రజలకు తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి నాగిరెడ్డి,జిల్లా రెవెన్యూ అధికారి జయ,ఆర్డీవోలు కృష్ణారెడ్డి,శేఖర్ రెడ్డి సంబంధిత అధికారులు పాల్గొన్నారు.






# ఆనంద ఓహ్వావాల మధ్య హోలీ వేడుకలు - మాజీ సర్పంచ్ నీరజ పవన్ గౌడ్

**మన నేషన్‌లిస్టు వాయిస్/చిన్న శంకరంపేట మార్చి 4 బుధవారం**

మెదక్ జిల్లా చిన్న శంకరంపేట మండల పరిధిలోని సూరారం గ్రామంలో సాంప్రదాయాలకు చిహ్నంగా కుల మతాలకు అతీతంగా చిన్న పెద్ద తేడా లేకుండా కాముని పున్నమి వేల వసంత మాసంలో శీతాకాలం చివరి రోజుల్లో వసంత రుతువుకు సంకేతంగా జరుపుకునే, వేడుకే హోలీ అని మాజీ సర్పంచ్ పవన్ గౌడ్,అన్నారు. బుధవారం హోలీ సందర్భంగా ఈ కార్యక్రమంలో కోపరేట్ మాజీ చైర్మన్ చింతల సత్యనారాయణ , బక్కన గారి రమేష్, శంభుని రామ గౌడ్, మల్కానీ నర్సింలు గౌడ్, తదితరులు పాల్గొన్నారు



# జైలు నుంచి బాల్క సుమన్ విడుదల

## మ్యాదరిపేటలో ఘనంగా స్వాగతం పలికిన బిఆర్ఎస్ శ్రేణులు ఎల్లవేళలా సుమనన్న వెంట ఉంటామన్న అనిలన్న






**దండేపల్లి మర్చి-04(మన నేషన్‌లిస్టు వాయిస్)**

బీఆర్ఎస్ నేత, మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ జైలు నుంచి విడుదలయ్యారు. మంచిర్యాల జిల్లా క్యాతనపల్లి మున్సిపాలిటీ ఛైర్మన్, వైస్ ఛైర్మన్ ఎన్నికల సందర్భంగా జరిగిన ఘర్షణ కేసులో ఫిబ్రవరి 18న సుమన్ అరెస్ట్ అయ్యారు. బాల్క సుమన్‌తో పాటు మరికొందరు బీఆర్ఎస్ నేతలు రిమాండ్‌లో ఉన్నారు. మంచిర్యాల, చెన్నూరు కోర్టుల్లో బెయిల్ మంజూరు కావడంతో ఈరోజు(బుధవారం) ఉదయం ఆదిలాబాద్ జిల్లా జైలు నుంచి విడుదలయినా తరువాత దండేపల్లి మండలం మ్యాదరిపేటలో స్థానిక బస్ స్టాండ్ వద్ద సుమన్ కాన్వాయి ని అపి శాలువా కప్పి పుష్పగుచ్ఛాము అందించి స్వాగతం పలికిన మండల బిఆర్ఎస్ నాయకులు ఈ సందర్భంగా మాజీ వైస్ ఎంపీపీ మాట్లాడుతూ అధికార ప్రభుత్వం మా నాయకులను కార్యకర్తలను ఇబ్బంది పెట్టిన మా పార్టీ ని నాయకులను వదిలేదు లేదని నాయకుల వెంట ఎల్లవేళలా ఉంటామని అన్నారు అనంతరం ఈ సందర్భంగా బాల్క సుమన్ మాట్లాడుతూ.. మంత్రి వివేక్, ఆయన కొడుకు బీఆర్ఎస్, సీపీఐ 14 మంది కౌన్సిలర్లకు బ్లాంక్ చెక్కులు ఇచ్చి కొనే ప్రయత్నం చేశారని ఆరోపించారు. చైర్మన్ ఎన్నిక సందర్భంగా కౌన్సిల్‌కు కాంగ్రెస్ కౌన్సిలర్లు తాగొచ్చి హంగామా సృష్టించారని, మహిళా కౌన్సిలర్లపై దౌర్జన్యం చేశారని అన్నారు. మాపై మంత్రి వివేక్ అక్రమ కేసులు బనాయించి జైల్లో పెట్టించారంటూ బాల్క సుమన్ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు.మంచిర్యాల జిల్లా కలెక్టర్ మొదలు తహసీల్దార్ వరకు అంతా మంత్రి వివేక్ విశాఖ కంపెనీ ఉద్యోగులుగా మారిపోయారని బాల్క సుమన్ ఆరోపించారు. చెన్నూర్ మున్సిపాలిటీలో మేము ప్రజా తీర్పును గౌరవించాం. క్యాతన్ పల్లిలో మీరెందుకు ప్రజా తీర్పును గౌరవించరు అంటూ ప్రశ్నించారు. చెన్నూర్‌లో 45వేల ఉద్యోగాలిస్తామన్న మంత్రి వివేక్ ఎన్నికల హామీ ఏమైందని బాల్క సుమన్ ప్రశ్నించారు. ఒక్క మున్సిపాలిటీ కోసం ఆ ప్రాంతాన్ని మంత్రి వివేక్, సీఎం రేవంత్ రణరంగంగా మార్చారంటూ తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈకార్యక్రమంలో పార్టీ నాయకులు నడిపెల్లి విజిత్ రావు చుంచు శ్రీనివాస్ కసనాకొట్టు లింగన్న అక్కల రవీందర్ రేణి శ్రీనివాస్ గొల్ల రాయమల్లు పత్తిపాక శ్రీనివాస్ గొల్లపెల్లి అజేయ్ రత్నంచారి బోలిశెట్టి సిద్ధూ సిపతి మల్లన్న ముత్తిలేని బుచ్చన్న నక్క తిరుపతి మిల్కూరి సత్తయ్య తదితరులు పాల్గొన్నారు

# ముఖ్య కార్యకర్తల సమావేశం

**సుల్తానాబాద్ మార్చి-04 మన నేషన్‌లిస్టు వాయిస్**

సుల్తానాబాద్ మున్సిపాలిటీ లో బిజెపి ముఖ్య కార్యకర్తల సమావేశం పట్టణ అధ్యక్షులు కూకట్ల నాగరాజు ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి అశోక్ రావు, పల్లె సదానందం పాల్గొన్నారు. ఇటీవల జరిగిన మున్సిపాలిటీ ఎన్నికలలో వార్డు కౌన్సిలర్ సభ్యులతో సమావేశం నిర్వహించి మూడవ వార్డు అభ్యర్థి కందునూరి సమత కుమార్ లకు సన్మానం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి గర్రెపల్లి నారాయణ స్వామి, కోశాధికారి కామణి రాజేంద్రప్రసాద్, మాజీ మండల అధ్యక్షులు కొమ్ము తిరుపతి యాదవ్, ఓబీసీ జిల్లా అధ్యక్షులు చాతరాజు రమేష్, వాణిజ్య సెల్ అధ్యక్షులు ఎల్లంకి రాజన్న, లంక శంకర్, నాగుల మల్యాల తిరుపతి, చిట్టవేణి సదయ్య, పల్లె తిరుపతి, గుడ్ల వెంకటేష్, గజ బింకర్ పవన్, శ్రీనివాస్, భూసారపు సంపత్, ఆగండ్ల గట్టయ్య,వార్డు కౌన్సిలర్ లు తదితరులు పాల్గొన్నారు





# పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ ల పంపిణీ

**సుల్తానాబాద్ మార్చి-04 మన నేషన్‌లిస్టు వాయిస్**

సుల్తానాబాద్ మున్సిపల్ పట్టణంలోని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు యువ సంకల్ప ఫౌండేషన్ ఆధ్వర్యంలో దాతల సహకారంతో ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా ఉచితంగా పరీక్ష ప్యాడ్స్ అందించడం జరిగింది.పట్టణంలోని జెడ్ పి పి ఎస్ ఎస్ బాలుర బాలికల హై స్కూల్ సుల్తానాబాద్ నందు పరీక్ష పాడ్స్ పంపిణీ చేయడం జరిగినది.ఈ సందర్భంగా ఫౌండేషన్ అధ్యక్షులు తుమ్మ రాజ్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు ప్రభుత్వంతో పాటు వివిధ స్వచ్ఛంగా సంస్థలు అన్ని విధాల అండగా ఉంటున్నాయని, ప్రతి ఒక్కరు ప్రభుత్వ పాఠశాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు బుర్ర ఓంకార్ గౌడ్. కోశాధికారి తుమ్మ వెంకటేశం ప్రధాన కార్యదర్శి తుమ్మ నిశాంత్, దేవసాని సన్నీ. శ్రీనివాస్ ఎల్ల మల్లేశం. ప్రధానోపాధ్యాయులు టి దివాకర్ రావు ఎస్ రత్నాకర్ రెడ్డి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు..






# ఘనంగా శ్రీ ధర్మపురి లక్ష్మీనరసింహస్వామి కల్యాణం జాతర అన్నదానం

**మన నేషన్‌లిస్టు వాయిస్‌రుద్రంగి**

రుద్రంగి మండలంలోని రామకృష్టపూర్ పల్లెలో శ్రీ ధర్మపురి లక్ష్మీనరసింహస్వామి కల్యాణం జాతర మహోత్సవన్నీ వేదపండితులచే అంగరంగ వైభవంగా నిర్వహించారు.అలాగే ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు .భక్తులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని స్వామి వారి కళ్యాణన్నీ తిలకించారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ ప్రతియేటా హోలీ పండగ రోజున శ్రీ ధర్మపురి లక్ష్మీ నరసింహస్వామి కళ్యణ వేడుకలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు,పాడిపంటలతో రైతులు ప్రజలు సుఖసంతోషాలతో ఉండలని శ్రీ ధర్మపురి లక్ష్మీనరసింహస్వామి ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని వేడుకున్నాట్టు తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు ఆలయ కమిటీ సభ్యులు,గంగపుత్ర సంఘ సభ్యులు,పాల్గొన్నారు



# అర్చక సంఘ రాష్ట్ర కన్వీనర్ కు సన్మానం

**వెల్గటూర్ మార్చ్4 మన నేషన్‌లిస్టు వాయిస్)**

జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండల కేంద్రానికి వచ్చిన నూతనంగా రాష్ట్ర కన్వీనర్ గా నియమితులైన నాగరాజు మహేంద్ర చారికి ఉమ్మడి వెల్గటూర్,ఎండపల్లి మండలాల ధూప దీప నైవేద్య అర్చకుల మండల శాఖ అధ్యక్షులు పర్వతగిరి ప్రశాంత్ శాస్త్రి ఆధ్వర్యంలో సన్మానం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మహేంద్ర చారి మాట్లాడుతూ డి డి అర్చకుల సమస్యలు అదేవిధంగా అర్చక గుర్తింపు కార్డులు అతి త్వరలో మీ అందరి సహాయ సహకారులతో రాష్ట్ర దేవాలయశాఖ సంబంధిత అధికారుల ద్వారా అందరికీ ఐడీ కార్డ్స్ పంపిణీ చేయడానికి అతి త్వరలో ఏర్పాటు చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది.



# ఆదివాసి పట్టా భూమిలో గిరిజనేతరుడు అక్రమంగా ఇందిరమ్మ ఇల్లు
# తాసిల్దార్ కనీసం చట్టాన్ని పరిగణలోకి తీసుకోకుండా వత్తాసు పలుకుతున్న వైనం
## - రాష్ట్ర అధ్యక్షులు పాయం ఆరోపణ

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మన నేషన్‌లిస్టు వాయిస్‌ప్రతినిధి 04.**

చర్ల మండలం చర్ల తాసిల్దార్ కి మామిడిగూడెం గ్రామానికి చెందిన ఆదివాసి రైతు కొమరం నరసరావు భూమికి సంబంధించిన పట్టాదారు పాస్ పుస్తకాలు తీసుకొని తాసిల్దార్ కి గోండ్వానా సంక్షేమ పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు పాయం సత్యనారాయణ ఆదివాసి విద్యార్థి సంక్షేమ పరిషత్ జిల్లా అధ్యక్షులు సోందే మల్లు దొర కలిసి మెమోరాండం ఇవ్వడం జరిగింది అనంతరం పాయం మాట్లాడుతూ మామిడిగూడెం గ్రామం సర్వే నెంబర్ లలో 7 19 18 మొత్తం విస్తీర్ణం మూడు ఎకరాల 18 కుంటలు కొమరం నరసింహారావు అన్నదమ్ముల భూమికి స్థానికంగా ఉన్నటువంటి గిరిజనేతరుడు అయిన అలవాల నర్సమ్మ. కొడుకు అలవాల రవి కోడలు రాజలక్ష్మి అనువారు ఆదివాసి పట్టా భూమిలోకి దౌర్జన్యంగా ఇందిరమ్మ ఇల్లును నిర్మించుటకు ఆదివాసులపైనే దౌర్జన్యం చేస్తూ గొడవలకు ఉసిగొలుపుతూ శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తున్నారు. షెడ్యూలు ప్రాంతాలలోనే ఆదివాసుల పట్టాల భూమిపైనే దౌర్జన్యంగా ఆక్రమించి ఆదివాసులపైనే దాడులకు పాల్పడుతున్న సంబంధిత అధికారులు ఎవరు పక్షాన పని చేస్తున్నారన్నది. ఈ ఘటనతో స్పష్టంగా అర్థమవుతుందని ఆరోపించారు. ఇందిరమ్మ ఇల్లు మంజూరులో ప్రభుత్వం నిబంధన ప్రకారంగా ఏదైతే ఇల్లు మంజూరు అయితే ఆ లబ్ధిదారుడికి సొంత స్థలము ఉండాలన్న నిబంధన ఉన్నప్పటికీ అవేమీ పాటించకుండా దౌర్జన్యంగా ఒక ఆదివాసి పట్టా




భూమిని ఆక్రమించుకొని ఇందిరమ్మ ఇల్లు నిర్మిస్తే చూస్తూఊరుకోమని హెచ్చరించారు తాసిల్దార్ని కలిసిన వారిలో శ్యామల గోవిందరాజు ఆదివాసి సంక్షేమ పరిషత్ మండల ప్రధాన కార్యదర్శి.జీఎస్. పి మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పూణెం ఓ వరప్రసాద్. కొమరం నరసింహారావు కొమరం కనకమ్మ పాల్గొన్నారు..

# విద్యుత్ శాఖకు లైన్మెన్ లే వెన్నుముక- ఏ ఈ బాపు

**దండేపల్లి మర్చి-04(మన నేషన్‌లిస్టు వాయిస్)**

దండేపల్లి... నిరంతర విద్యుత్ కోసం రాత్రి... పగలు శ్రమించే లైన్మెన్ లా కృషిని ప్రతి ఒక్కరు గుర్తించాలని విద్యుత్ శాఖకు లైన్మెన్ లే వెన్నెముక లాంటి వారని దండేపల్లి ఏఈ బాపు అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని విద్యుత్ కార్యాలయంలో లైన్మెన్ దివాస్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు... ముందుగా సిబ్బందిని ఘనంగా సన్మానించి ప్రశంస పత్రాలు అందజేశారు. అనంతరం విద్యుత్ భద్రత ప్రమాణాలపై ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో సబ్ ఇంజనీర్ సాయి నరేష్, లైన్మెన్లు పూరెల్ల నాగన్న, నెల్కి మల్లేష్, వెంకట్ రెడ్డి, కొట్టి సత్యం, కండి శ్రీధర్, సామిల్ శేకర్, రవి కిరణ్ మహేందర్ రామ్మూర్తి అంజి గౌడ్ శేఖర్ తదితరులు పాల్గొన్నారు...





# ఉచిత అంబలి కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోండి

### ఆదివాసి సేన తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు
### కోవ దౌలత్ రావు మొకాశి విజ్ఞప్తి

**దండేపల్లి మార్చ్-04(మన నేషన్‌లిస్టు వాయిస్)**

గుడిహత్నూర్ నుండి ఉట్నూర్ కు వెళ్ళే ప్రధాన రహదారిలో మాన్కపూర్ గ్రామం దగ్గర గల ఆదివాసి విజ్ఞాన కేంద్రం ఆవరణలో ఆదివాసి సేన గుడిహత్నూర్ మండల కమిటీ ఆధ్వర్యంలో ఉచిత అంబలి పంపిణీ మరియు చలివేంద్రం ఏర్పాటు చేయటం జరిగినదని దీనిని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఆదివాసి సేన తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కోవ దౌలత్ రావు మొకాశి ప్రయాణికులకు విజ్ఞప్తి చేశారు. వేసవి కాలం ప్రారంభమవుతున్న కారణంగా ఒక నెల ముందుగానే ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపినారు. ఈ సందర్భంగా ఉట్నూర్ వైపు వెళుతున్న ప్రయాణికులు సోయం విక్రమ్, కుంర విఠల్ రావు, సర్పంచ్ భీం రావు, సంతోష్, కేశవ్ లతో కలిసి అంబలిని సేవించారు. అంబలి సేవించటం వల్ల ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందని ఆయన తెలిపినారు.




# పేదలకు అండగా పువ్వాడ పౌండేషన్

**ఖమ్మం బ్యూరో మన నేషన్‌లిస్టు వాయిస్ మార్చి 04**

వెలుగుమట్ల బుదాన్ భూముల్లో ఇళ్ళు కోల్పోయిన వారికి ప్రతి రోజు భోజనం మరియు మంచినీటి సౌకర్యాలు కల్పిస్తూ పువ్వాడ పౌండేషన్ అండగా ఉంటుంది. బుధవారం మమత సంస్థల డైరెక్టర్ పువ్వాడ నరేన్ రాజ్ పేదవారికి భోజనం వడ్డించారు.వారితో పాటు బిఆర్ఎస్ నాయకులు భోజన ఏర్పాట్లలో పాల్గొన్నారు. కార్యక్రమంలో నగర అధ్యక్షుడు పగడాల నాగరాజు,మాజీ మార్కెట్ చైర్మన్ అర్జేసి కృష్ణ,ఫ్లోర్ లీడర్ కర్నాటి కృష్ణ,మాజీ సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్,కార్పొరేటర్ దండా జ్యోతి రెడ్డి, మహిళ నాయకురాలు కొల్లు పద్మ, నాయకులు బోజెండ్ల రామ్మోహన్,ఖయ్యుమ్,రచార కార్యదర్శి షకీనా,ఆరెంపుల వీరభద్రం,వీరేందర్ గౌడ్,వెంకట్,ఉస్మాన్, సతీష్,తిరుమల్,రాంబాబు తదితరులు పాల్గొన్నారు.






# నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన ముంబై వ్యాపారవేత్త మార్గం గోపి

**మన నేషన్‌లిస్టు వాయిస్‌రుద్రంగి**

రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండలకేంద్రనికి చెందిన చెల్లా రాజవ్వ అనే మహిళ అనారోగ్యంతో మృతి చెందింది మృతురాలికి మతిస్థిమితం లేని కొడుకు కోడలు ఉన్నారు.వారికి ముగ్గురు చిన్నారులు ఉన్నారని వారిది నిరుపేద కుటుంబం అని తెలుసుకొని ముంబయి వ్యాపారవేత్త మార్గం గోపి,మార్గం సుధాకర్,స్పందించి 10వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు.ఈ సందర్భంగా మాజీ వార్డు మెంబర్ గొళ్ళెం నర్సింగ్ మాట్లాడుతూ.చెల్లా రాజవ్వ ది నిరుపేద కుటుంబం అని ఆమెకు మతిస్థిమితం లేని కొడుకు ఉన్నడాని అతనికి ముగ్గురు ఆడపిల్లలు ఉన్నారని రాజవ్వా అంత్యక్రియలు కూడా దాతల సహాయంతో జరిగిందని ఇట్టి విషయాన్ని మార్గం గోపి తో చెప్పగా 10 వేల రూపాయలు అందించాడని అన్నారు.ఇంకా ఎవరైనా దాతలు ముందుకు వచ్చి ఆర్థిక సహాయం చేయాలని అలాగే స్థానిక ప్రజాప్రతినిధులు స్పందించి ఇందిరమ్మ ఇళ్ళు ఇప్పించాలని కొరడు. కార్యక్రమంలో,గొల్లని శేఖర్ తదితరులు పాల్గొన్నారు.......





# కస్తూర్బాగాంధీ పాఠశాలను తనిఖీ చేసిన తహశీల్దార్ పుష్పలత

**మన నేషన్‌లిస్టు వాయిస్‌రుద్రంగి**

రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి కస్తూర్బాగాంధీ పాఠశాల విద్యార్థులు నిన్నటి రోజున అనారోగ్య సమస్యలతో అస్వస్థతకు గురైన విషయాన్ని తెలుసుకున్న తహశీల్దార్ పుష్పలత పాఠశాలను తనిఖీ చేశారు.ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థుల బాగోగులు అడిగి తెలుసుకున్నారు.పాఠశాలలోని రిజిస్టర్ బుక్ ను పరిశీలించారు.అలాగే విద్యార్థుల ఆరోగ్య సమస్యలు తీసుకునే ఆహారం గురించి అరా తీశారు.ప్రతి రోజు విద్యార్థులకు నాణ్యమైన పౌష్టికాహారం అందించాలని సూచించారు.వంట గదిని మెను టేబుల్ ను పరిశీలించారు.వంట గదిని శుభ్రంగా చూసుకోవాలని కూరగాయలు కోడిగుడ్లు పడవకుండా జాగ్రత్తలు తీసుకోవాలని టైం కి విద్యార్థులకు ఆహారం అందించాలని అలాగే విద్యార్థులకు మెరుగైన వైద్య సేవలు నిరంతరం అందించాలని వైద్య అధికారులను ఆదేశించారు.అస్వస్థకు గురైన విద్యార్థుల తల్లిదండ్రులను అడుగగా తమ పిల్లలకు అనారోగ్య సమస్యలు ఉన్నాయని అందుకే అస్వస్థతకు గురయ్యారనితెలిపారు.ఎటువంటి ఫుడ్ ఫాయిజన్ జరగలేదని తెలిపారు కార్యక్రమంలో ఆర్ఐ శ్యామ్ జిపిఓ సంతోష్ కే జి బి స్కూల్ సిబ్బంది పాల్గొన్నారు



# క్విజ్ పోటీలతో విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభా పాటవలను వెలికి తీసేందుకు ఎంతగానో దోహదాపడతాయని ప్రధానోపాధ్యాయురాలు యశోద

**దండేపల్లి మార్చ్-04(మన నేషన్‌లిస్టు వాయిస్)**


విద్యార్థుల ప్రతిభా వెలిగి తీసేందుకె క్విజ్ పోటీలు ఎంతగానో దోహదాపాడుతాయాన్ని కంప్లెక్స్ స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి యశోద అన్నారు బుధవారం లక్షెటీపేట్ మండల స్థాయి క్విజ్ పోటీలు మండలం లోని జెండా వెంకటాపూర్ స్కూల్ కాంప్లెక్స్ పరిధిలోని ప్రాథమికోన్నత పాఠశాలల్లో 6, 7, 8 తరగతి విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించగా పోటిల్లో జెండా వెంకటాపూర్ తిమ్మాపూర్ చందరం పాఠశాలలో జరుగగా ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా జెండా వెంకటాపూర్ స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి యశోదర మేడం హాజరైనారు. ముఖ్యఅతిథి యశోదర మాట్లాడుతూ కాంప్లెక్స్ స్థాయిలో విద్యార్థులకు విద్యాబోధనతో పాటుగా జనరల్ విషయాలలో కూడా విద్యార్థులకు అవగాహన ఉండాలనే ఉద్దేశంతో విద్యార్థులకు ప్రతి సంవత్సరం ఇలా కాంప్లెక్స్ స్థాయి క్విజ్ పోటీలను నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ క్విజ్ కాంపిటీషన్స్ లో జెండా వెంకటాపూర్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రథమ స్థాయిలో నిలవడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఇస్లావత్ కళావతి ఉత్తమ్ గ్రామ ఉపసర్పంచ్ చిందం సుధాకర్ పాఠశాల ఏఏపిసి చైర్మన్ సుజాత ప్రాథమికోన్నత పాఠశాల తిమ్మాపూర్ ప్రధానోపాధ్యాయులు రామన్న జెండావెంకటాపూర్ పాఠశాల ఉపాధ్యాయులు రవీందర్ నాయక్ చందారం పాఠశాల ఉపాధ్యాయులు గోపాల్, జలజ, సునీత, ఝాన్సీ రాణి రంగ పేట ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు తిరుపతి జెండావెంకటాపూర్ కాంప్లెక్స్ సిఆర్పి చింతా ప్రణీత్ కుమార్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



# సూరారం గ్రామంలో వైభవంగా అనంత పద్మ స్వామి వార్షికోత్సవం

**మన నేషన్‌లిస్టు వాయిస్/చిన్న శంకరంపేట మార్చి 4 బుధవారం**

మెదక్ జిల్లా చిన్న శంకరంపేట మండల పరిధిలోని సూరారం గ్రామంలో ప్రసిద్ధ అనంత పద్మనాభ స్వామి ఆలయ వార్షికోత్సవం బుధవారం వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా తెల్లవారుజాము నుంచే ఆలయ అర్చకులు స్వామివారికి శాస్త్రకంగా పూజలు అభిషేకాలు అనంతరం స్వామివారి ఉత్సవ విగ్రహాన్ని నిర్వహించారు. ప్రత్యేకంగా అలంకరించి భక్తులకు దర్శనం కల్పించారు. వార్షికోత్సవానికి చుట్టుపక్కల గ్రామాలతో పాటు పలు ప్రాంతాల నుంచి భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చారు.





# రుద్రంగి ధర్మపురి లక్ష్మీ నరసింహా స్వామి వారి సేవలో రాష్ట్ర ప్రభుత్వ విప్

**మన నేషన్‌లిస్టు వాయిస్‌రుద్రంగి**

రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండల కేంద్రంలో కొలువైన రుద్రంగి శ్రీ ధర్మపురి లక్ష్మీ నరసింహా స్వామి, ముంజ లక్ష్మీ నరసింహా స్వామి వారి కల్యాణ మహోత్సవంలో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ గారు పాల్గొన్నారు.. స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ నారాయణ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుకల తిరుపతి మండల అధ్యక్షులు తుమ్ జలపతి డిసిసి ప్రధాన కార్యదర్శి గడ్డం శ్రీనివాస్ రెడ్డి మండల ఉపాధ్యక్షులు తరి మనోహర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎర్రం గంగ నరసయ్య గంగపుత్ర సంఘం సభ్యులు దేశవేని భూమేష్ దేశవేని ధర్మేష్ తదితరులు నాయకులు పాల్గొన్నారు




# మాజీ సింగిల్ విండో అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డిని పరామర్శించిన!!

## - డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు!!

**మన నేషన్‌లిస్టు వాయిస్‌వనపర్తి జిల్లా ప్రతినిధి**

పెద్దమందడి మండలం అమ్మ పల్లె గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్, పెద్దమందడి మాజీ సింగల్ విండో అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి బ్రెయిన్ స్ట్రోక్ కు గురై హైదరాబాద్ లోని సిటీ న్యూరో హాస్పటల్ లో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి శ్రీనివాస్ రెడ్డి ని పరామర్శించారు. చిన్నారెడ్డి డాక్టర్లను అడిగి శ్రీనివాస్ రెడ్డి ఆరోగ్య విషయాలను తెలుసుకుని అతనికి మెరుగైన వైద్యం అందించాలని సూచించారు.



# పోలీసు హెడ్ క్వార్టర్స్‌లో రంగుల పండుగ సంబరాలు

## ఎస్పీ రోహిత్ రాజుతో కలిసి హోలీ వేడుకలు

## అధికారులు, సిబ్బంది కేరింతల మధ్య సందడి

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మన నేషన్‌లిస్టు వాయిస్‌ప్రతినిధి 04.**

కొత్తగూడెం జిల్లా పోలీసు హెడ్ క్వార్టర్స్‌లో హోలీ వేడుకలు ఘనంగా నిర్వహించారు. బుధవారం జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ రోహిత్ రాజు పాల్గొని పోలీసు అధికారులు, సిబ్బందితో కలిసి రంగుల పండుగను ఆనందంగా జరుపుకున్నారు. ముందుగా జిల్లా పోలీసు అధికారులు కలిసి ఎస్పీ క్యాంప్ కార్యాలయానికి వెళ్లి హోలీ వేడుకలకు ఎస్పీని ఆహ్వానించారు. అక్కడ అధికారులు, సిబ్బంది పరస్పరం రంగులు చల్లుకుంటూ ఆనందోత్సాహాలతో సందడి చేశారు. అనంతరం ఎస్పీ రోహిత్ రాజుతో కలిసి అధికారులు హేమచంద్రాపురంలో ఉన్న పోలీసు హెడ్ క్వార్టర్స్‌కు చేరుకున్నారు. అక్కడ పోలీసు బ్యాండ్ చప్పుళ్ల మధ్య అధికారులు, సిబ్బంది నృత్యాలు చేస్తూ హోలీ ఉత్సాహాన్ని పంచుకున్నారు. రంగుల మధ్య కేరింతలు కొడుతూ పండుగ వాతావరణాన్ని ఆస్వాదించారు. ఈ సందర్భంగా అధికారులు ఒకరికొకరు శు భాకాంక్షలు తెలియజేసుకున్నారు. అధికారుల సమక్షంలో వేడుకలు పోలీసు హెడ్ క్వార్టర్స్ ప్రాంగణం రంగుల మయంగా మారింది. అధికారులు, సిబ్బంది అందరూ కలిసి హోలీ వేడుకలను ఉత్సాహంగా జరుపుకోవడంతో అక్కడ పండుగ వాతావరణం నెలకొంది. కష్టమైన విధుల్లో నిమగ్నమై ఉండే పోలీసులకు ఇలాంటి వేడుకలు ఉత్సాహాన్ని నింపుతాయని అధికారులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం సహాయ పోలీసు అధికారి విక్రాంత్ కుమార్ సింగ్, కొత్తగూడెం ఉప పోలీసు అధికారి ఆదినారాయణ, పాల్వంచ ఉప పోలీసు అధికారి సతీష్ కుమార్, మణుగూరు ఉప పోలీసు అధికారి రవీందర్ రెడ్డి, ఇల్లందు ఉప పోలీసు అధికారి వెంకన్న బాబు, సర్కిల్ ఇన్‌స్పెక్టర్లు, ఉప ఇన్‌స్పెక్టర్లు మరియు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.




# ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణను సమర్ధవంతంగా అమలు చేయాలి

## - పాఠశాలలు, వసతి గృహాలపై నిరంతర పర్యవేక్షణ అవసరం - జిల్లా కలెక్టర్ అంకిత్

**మన నేషన్‌లిస్టు వాయిస్**

జిల్లాలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా చేపట్టనున్న 99 రోజుల కార్యాచరణను సమర్థవంతంగా, సమన్వయంతో అమలు చేసి విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ అంకిత్ అధికారులను ఆదేశించారు. బుధవారం ఐడీఓసీ కార్యాలయం సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ వేణుగోపాల్ తో కలిసి ముందుగా జిల్లా అధికారులతో సమగ్ర దిశానిర్దేశం నిర్వహించారు. అనంతరం జిల్లా అధికారులు, ఎంపీడీవోలు, తహసీల్దార్లు, ఎంపీఓలు, మున్సిపల్ కమిషనర్లు, వార్డు అధికారులు తదితరులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మార్చి 6 నుండి జూన్ 12 వరకు వివిధ అంశాలపై ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించబడతాయని తెలిపారు. మార్చి 6 నుండి మార్చి 15 వరకు పరిసరాల పరిశుభ్రత, ప్రభుత్వ కార్యాలయాలలో ఫైళ్ల పరిష్కరణ అంశంపై ప్రత్యేక డ్రైవ్ చేపట్టనున్నట్లు తెలిపారు. కార్యాలయాల పరిశుభ్రత, పెండింగ్ ఫైళ్ల వేగవంతమైన పరిష్కారం, రికార్డుల సక్రమ నిర్వహణ, ప్రజలకు సమయానుకూల సేవలందించడం లక్ష్యంగా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గ్రామాలు, మున్సిపాలిటీలలో తడిపొడి చెత్త వేరు సేకరణ, పిచ్చి మొక్కల తొలగింపు, బహిరంగ ప్రదేశాల్లో చెత్త నిర్మూలన, ప్రభుత్వ భవనాల శుభ్రత కార్యక్రమాలు విస్తృతంగా చేపట్టాలని సూచించారు. ఏప్రిల్ 6 నుండి ఏప్రిల్ 11 వరకు ఆరోగ్యం ఆరోగ్యకరమైన ప్రారంభాలు, ఆశాజనకమైన భవిష్యత్తులు అంశంపై ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ, మహిళా మరియు శిశు సంక్షేమ శాఖల ఆధ్వర్యంలో ఆరోగ్య శిబిరాలు, వైద్య పరీక్షలు, గర్భిణీలు మరియు చిన్నారులకు ప్రత్యేక పర్యవేక్షణ, పోషకాహార అవగాహన కార్యక్రమాలు నిర్వహించబడతాయని తెలిపారు. ఏప్రిల్ 13 నుండి ఏప్రిల్ 18 వరకు సురక్షితంగా చేరుకోండి (Arrive Alive) కార్యక్రమం హోం మరియు రవాణా శాఖల ఆధ్వర్యంలో నిర్వహించబడుతుందని తెలిపారు. రోడ్డు భద్రతపై అవగాహన, ట్రాఫిక్ నియమాల కఠిన అమలు, హెల్మెట్‌సీట్‌బెల్ట్ వినియోగంపై ప్రత్యేక తనిఖీలు చేపట్టాలని ఆదేశించారు. ఏప్రిల్ 20 నుండి ఏప్రిల్ 25 వరకు సంక్షేమం అంశంపై ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సంక్షేమ శాఖలు మరియు ఇందిరమ్మ ఇల్లు పథకం అమలు స్థితిపై సమీక్షలు నిర్వహించి, లబ్ధిదారులకు పథకాల ప్రయోజనాలు సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఏప్రిల్ 27 నుండి మే 2 వరకు పిల్లల భద్రత మరియు రక్షణ డ్రగ్స్‌కు నో కార్యక్రమం పాఠశాలలు, కళాశాలల్లో అవగాహన కార్యక్రమాల రూపంలో అమలు చేయబడుతుందని చెప్పారు. మే 4 నుండి మే 9 వరకు రైతులు (వ్యవసాయం( అంశంపై వ్యవసాయ, రెవెన్యూ, నీటిపారుదల, విద్యుత్ శాఖలు సమన్వయంతో రైతులకు సాగు సలహాలు, ఎరువులువిత్తనాల లభ్యత, సాగునీటి సరఫరా, నిరంతర విద్యుత్ సరఫరా అంశాలపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మే 11 నుండి మే 16 వరకు విద్య అంశంపై పాఠశాలల మౌలిక వసతులు, పరిశుభ్రత, విద్యార్థుల హాజరు, బోధన నాణ్యతపై సమీక్షలు నిర్వహించబడతాయని తెలిపారు. మే 18 నుండి మే 23 వరకు యువత మరియు క్రీడలు అంశంపై క్రీడా పోటీలు, యువజనోత్సవాలు, నైపుణ్యాభివృద్ధి శిక్షణలు చేపట్టాలని సూచించారు. మే 25 నుండి మే 30 వరకు మహిళలు అంశంపై మహిళా సాధికారత, స్వయం ఉపాధి, స్వయం సహాయక సంఘాల బలోపేతం, రుణాల సద్వినియోగంపై చర్యలు చేపట్టాలని ఆదేశించారు. జూన్ 1 నుండి జూన్ 12 వరకు పర్యావరణం అంశంపై వృక్షారోపణ, ప్లాస్టిక్ నియంత్రణ, పచ్చదనం పెంపు కార్యక్రమాలు నిర్వహించబడతాయని తెలిపారు. ఈ 99 రోజుల కార్యాచరణ గ్రామ, మండల, నియోజకవర్గ, జిల్లా, రాష్ట్ర స్థాయిలలో ఐదు దశల్లో అమలు చేయబడుతుందని తెలిపారు. మార్చి 6న ఉమ్మడి ఖమ్మం జిల్లా స్థాయిలో కార్యాచరణపై గౌరవ మంత్రుల



సమీక్ష సమావేశం నిర్వహించబడుతుందని వెల్లడించారు. సంబంధిత శాఖల అధికారులు పూర్తి వివరాలతో సిద్ధంగా హాజరుకావాలని ఆదేశించారు. మార్చి 6 నుండి 16 వరకు నిర్వహించనున్న పరిశుభ్రత కార్యక్రమాలపై ప్రత్యేక దిశానిర్దేశం చేస్తూ ప్రతి గ్రామం, మున్సిపాలిటీ పరిధిలో పారిశుద్ధ్య కార్యక్రమాలు విస్తృతంగా చేపట్టాలని ఆదేశించారు. అంగన్‌వాడీ కేంద్రాలు, పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాలు, బస్టాండ్లు, రహదారుల వెంట పిచ్చి మొక్కల తొలగింపు, చెత్త నిర్మూలన, తడిపొడి చెత్త వేరు సేకరణను సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. మున్సిపాలిటీలలో 100 శాతం పన్ను వసూళ్ల లక్ష్య సాధనకు చర్యలు తీసుకోవాలని అన్నారు . మహిళా సంఘాల రుణాల పంపిణీ లక్ష్యాలను పూర్తిగా సాధించాలని, తక్కువ వసూళ్లు ఉన్న మండలాల్లో ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ల స్థాపన, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటు, శ్రీనిధి రుణాల 100 శాతం వసూళ్లపై కార్యాచరణ రూపొందించాలని తెలిపారు. మండల స్థాయి అధికారులు తమ పరిధిలోని పాఠశాలలను నిరంతర పర్యవేక్షణలో ఉంచి వసతి గృహాల్లో భోజన నాణ్యత, పారిశుద్ధ్య పరిస్థితులను ప్రతిరోజూ తనిఖీ చేయాలని ఆదేశించారు. పాఠశాలల పర్యవేక్షణ పూర్తి బాధ్యత సంబంధిత అధికారులపైనే ఉంటుందని స్పష్టం చేశారు. వార్డు అధికారులతో మాట్లాడుతూ తమ పరిధిలోని ఇందిరమ్మ ఇళ్ల మంజూరు స్థితి, గ్రౌండ్ లెవెల్ పురోగతి, పెండింగ్ కారణాలు, పారిశుద్ధ్య కార్యక్రమాలు, చెత్త వాహనాలు, డ్రైనేజీ విస్తరణ వివరాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని ఆదేశించారు. పారిశుద్ధ్యం అత్యంత ముఖ్యమైన అంశమని, అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. ఈ 99 రోజుల కార్యాచరణలో భాగంగా ప్రతిరోజు నిర్వహించిన కార్యక్రమాల పూర్తి వివరాలను రోజువారీ ప్రగతి నివేదికల రూపంలో సమర్పించాలని అధికారులను ఆదేశించారు. శాఖల వారీగా పురోగతి, సమస్యలు, తీసుకున్న చర్యలు తదితర వివరాలు సమగ్రంగా నివేదికలో పొందుపరచాలని సూచించారు. కార్యక్రమం అమలుపై నిరంతర పర్యవేక్షణ కొనసాగుతుందని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల ఆదనపు కలెక్టర్ విద్యా చందన, జడ్పీ సీఈవో నాగలక్ష్మి, సిపిఓ సంజీవరావు, వ్యవసాయ శాఖ అధికారి బాబురావు, పౌరసరఫరాల శాఖ అధికారి ప్రేమ్ కుమార్, పౌరసరఫరాల శాఖ మేనేజర్ త్రినాథ్ బాబు, మిషన్ భగీరథ ఈఈ లు తిరుమలేష్, నలిని, ఆర్ అండ్ బి నాగేశ్వరరావు, బీసీ సంక్షేమ శాఖ అధికారి విజయలక్ష్మి, ఎస్సీ సంక్షేమ శాఖ శ్రీలత సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రుద్రంగిలో ఘనంగా హోలీ సంబరాలు

**మన నేషన్‌లిస్టు వాయిస్‌రుద్రంగి**


రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండలం కేంద్రంలో సాంప్రదాయ చిహ్నంగా కుల మతాలకు అతీతంగా చిన్న పెద్ద తేడా లేకుండా కాముని పున్నమి వేల వసంత మాసంలో శీతకాలం చివరి రోజుల్లో వసంత రుతువుకు సంకేతంగా జరుపుకునే వేడుక హోలీ అని మార్కెట్ కమిటీ చైర్మన్ చిలకల తిరుపతి అన్నారు రుద్రంగిలో ఘనంగా హోలీ పండుగలు నిర్వహించమని యువత పెద్ద ఎత్తున ఒకరు రకరకాల రంగులు చల్లి శుభాకాంక్షలు తెలుపుకున్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు



# విద్యుత్ లైన్‌మెన్ల సేవలు వెలకట్టలేం - విద్యుత్ శాఖ ఏఇ సుమన్

**బయ్యారం,మన నేషన్‌లిస్టు వాయిస్**

ఈ కార్యక్రమంలో భాగంగా లైన్ మెన్ యొక్క విధులు బాధ్యతలు తెలియజేసుకుంటూ,కాలానికి అతీతంగా వినియోగదారులకు సేవలు అందించడానికి విద్యుత్ శాఖలో పనిచేస్తున్నటువంటి లైన్ మెన్ లకు, ఇతర సిబ్బందిని ఘనంగా సత్కరించి ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సబ్ ఇంజనీర్ సందీప్,వీరభద్రం సీనియర్ లైన్ ఇన్స్పెక్టర్,ఉపేందర్ లైన్ ఇన్స్పెక్టర్, ఏఎల్ఎశీ లు నరేందర్,సాగర్,అశోక్, అనిల్ బాబు,శంకర్,సురేష్,ఆర్టిజన్ శ్రీనివాస్,అన్మాండ్ వెంకన్న,సురేష్ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన బయ్యారం సర్పంచ్

**బయ్యారం,మన నేషన్‌లిస్టు వాయిస్,మార్చి 4.**


బయ్యారం మండల కేంద్రానికి చెందిన గౌని ఉప్పలయ్య గత కొంత కాలంగా అనారోగ్యంతో ఇబ్బంది పడుతూ మంగళవారం మృతిచెందారు.విషయం తెలుసుకున్న బయ్యారం సర్పంచ్ గుగులోత్ శాంతికిషన్ నాయక్ అక్కడికి చేరుకొని గౌని ఉప్పలయ్య గారి భౌతిక కాయానికి నివాళులర్పించారు.మృతుని కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలుపుతూ,వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఉమా, వార్డు సభ్యులు ఉమాదేవి,భద్రయ్య,పులి మల్లయ్య,తుపాకుల సతీష్ తదితరులు పాల్గొన్నారు.



# జిల్లా కలెక్టర్ కి జిల్లా కుమ్మరి సంఘం కమిటీ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేయడం జరిగింది

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మన నేషన్‌లిస్టు వాయిస్‌ప్రతినిధి 04.**

కొత్తగూడెం జిల్లా రామాయణాన్ని తెలుగులో అనువదించిన కవయిత్రి ఆతుకూరి మొల్లమాంబ జయంతి ఉత్సవాలను ప్రభుత్వ లాంఛనాలతో ప్రతి నియోజకవర్గంలో ఆతుకూరి మొల్లమాంబ జయంతి కార్యక్రమాలను నిర్వహించే విధంగా ప్రభుత్వానికి ఆదేశాలు అందించవలసిందిగా జిల్లా కలెక్టర్ ని కోరడమైనది వారు స్పందించి ఇది న్యాయమైనది తప్పకుండా ప్రభుత్వానికి రాస్తానని తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షులు మల్లెల వీరనారాయణ జిల్లా అధ్యక్షులు గంగాధరపు వీరయ్య , ప్రధాన కార్యదర్శి తిగుళ్ల శీను, ఉపాధ్యక్షులు తొర్లికొండ సత్యం,పాల్వంచ పట్టణ సీనియర్ నాయకులు కోరంపల్లి మోహన్ కుమార్, మణుగూరు మండల అధ్యక్షులు దామెర కుమార్ స్వామి, జిల్లా కోశాధికారి దామర మల్లయ్య నియోజకవర్గ అధ్యక్షులు నిమ్మనుకోటి వీరయ్య , నిమ్మనగోటి శీను తిగుళ్ల శేషయ్య పాల్గొన్నారు



# అంగరంగ వైభవంగా శ్రీ రంగనాథ స్వామి రథోత్సవం!!

- రూ. 32 కోట్లతో పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసేందుకు చర్యలు చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం!!

- వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడి!!





**మన నేషన్‌లిస్టు వాయిస్ వనపర్తి జిల్లా ప్రతినిధి**

వనపర్తి జిల్లా శ్రీరంగాపురం మండల కేంద్రంలో ప్రసిద్ధిగాంచిన శ్రీ రంగనాయక స్వామి ఆలయంతో పాటు, రహదారులు వసతి గృహాలు, రంగసముద్రాన్ని అభివృద్ధి పరిచి బోటింగ్ ఏర్పాటు చేసేందుకు, రంగసముద్ర నుంచి వచ్చే వరద వలన పంట కాలువలు కోసుకుపోకుండా ఉండేందుకు అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు శ్రీ రంగనాయక స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా బుధవారం నిర్వహించిన రథోత్సవ కార్యక్రమానికి వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి , వనపర్తి రాజవంశీయులు రాజా కృష్ణదేవరావు హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు అనంతరం స్వామివారి ఉత్సవ విగ్రహాన్ని ఆలయంలో నుంచి పల్లకిలో ఊరేగింపుగా రథం వద్దకు చేర్చారు అనంతరం రథోత్సవ కార్యక్రమంలో పాల్గొని స్వామి వారి రథాన్ని లాగారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. శ్రీరంగాపురం గ్రామాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తామని ఎంతో చరిత్ర కలిగిన ఈ ప్రాంతాన్ని రూ 5 కోట్లతో టూరిజం హబ్బుగా మార్చనున్నట్లు ఎమ్మెల్యే చెప్పారు రూ. 2 కోట్ల రూపాయలతో ఆలయానికి సంబంధించిన ప్రధాన రహదారిని బాగు చేయనున్నట్లు ఆయన తెలిపారు 1 కోటి 50 లక్షల రూపాయలతో అతిథి గృహాలను అభివృద్ధి చేయనున్నట్లు ఆయన తెలిపారు రూ. 24 కోట్ల రూపాయలతో నీటిపారుదల శాఖ ఆధ్వర్యంలో శ్రీ రంగనాయక సముద్ర వెనకాల ఉన్న పంట పొలాలలోని కాలువలను బలోపేతం చేసేందుకు కేటాయించినట్లు ఎమ్మెల్యే తెలిపారు కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మద్దిలేటి వనపర్తి మున్సిపల్ చైర్మన్ మాధవి రమేష్, పెబ్బేర్ మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, వైస్ చైర్మన్ సుమిత్ర ఎల్లారెడ్డి, వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డ్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, పెబ్బేరు మార్కెట్ యార్డ్ అధ్యక్షులు ప్రమోదిని రెడ్డి, ఉపాధ్యక్షులు విజయవర్ధన్ రెడ్డి, శ్రీరంగపురం మండల నాయకులు శ్రీహరి రాజు, పెబ్బేరు మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## నాగపల్లి శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో మద్దుల గోపాల్ రెడ్డి ప్రత్యేక పూజలు

**వెల్గటూర్ మార్చి4 మన నేషన్‌లిస్టు వాయిస్**

జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం కిషన్ రావు పేట గ్రామంలోని నాగపల్లి శ్రీ లక్ష్మి నరసింహ స్వామి ఆలయంలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు మద్దుల గోపాల్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించిన అర్చకులు గోపాల్ రెడ్డి కి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆలయ కమిటీ చైర్మన్ అజయ్, స్థానిక సర్పంచ్ సునీత వెంకటేష్ సాదరంగా ఆహ్వానించి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమం కోటిలింగాల ఆలయ కమిటీ చైర్మన్ పుదారీ రమేష్, వెల్గటూర్ ఆంజనేయస్వామి ఆలయ కమిటీ చైర్మన్ మెరుగు నరేష్ గౌడ్, కందికట్ల అమృత రాజేష్,బెడ్డల ప్రవీణ్ ,ధర్మనాల నరేష్ గారు ,నీలం శ్రీనివాస్,కొడిపేల్లి శ్రీనివాస్,బాలసాని మల్లేశం, సింగతి వెంకటస్వామి,మరియు ఉమ్మడి మండలాల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



## లక్ష్మీదేవి పల్లి మండలం విద్యుత్ కార్యాలయంలో లైన్మెన్ దివాస్ వేడుకలు

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మన నేషన్‌లిస్టు వాయిస్‌ప్రతినిధి 04.**

లక్ష్మీదేవి పల్లి మండలంలో విద్యుత్ కార్యాలయంలో డిఈ రంగస్వామి ఏడిఈ రఘురామయ్య ఆధ్వర్యంలో లైన్మెన్ దివాస్ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యుత్ కార్మికులతో మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ప్రతిరోజు భద్రతా పరికరాలు ఉపయోగించుకుంటూ సురక్షితంగా పనిచేయాలని సూచించారు. వినియోగదారులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా రాత్రింబవళ్లు ఏ సమయంలోనైనా విద్యుత్ సమస్యలు తలెత్తిన వెంటనే పరిష్కరించాలని కోరారు. లైన్మెన్ దివాస్ ను పురస్కరించుకొని ప్రతి ఒక్క విద్యుత్ ఉద్యోగిని సన్మానించి ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ లక్ష్మీదేవి పల్లి ఏఈ డి.శ్రీకాంత్, సబ్ ఇంజనీర్ చంద్రకళ, లక్ష్మీదేవి పల్లి మండల విద్యుత్ ఉద్యోగులు పాల్గొన్నారు.




## జిల్లా డిసిసి అధ్యక్షురాలు శ్రీమతి తోట దేవి ప్రసన్న ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించినా ఆత్మకమిటి చైర్మన్ బత్తుల వీరయ్య

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మన నేషన్‌లిస్టు వాయిస్‌ప్రతినిధి 04.**

కొత్తగూడెం మాజీ కొత్తగూడెం మున్సిపల్ కో అప్షన్ సభ్యులు ఎండీ యాకుబ్ మాజీ మండల కో అప్షన్ సభ్యులు ఆరిఫ్ ఖాన్ కలిసినా అనంతరం హోలీ శుభాకాంక్షలు తెలిపి రంగులు వేసుకొని సంబరాలు జరుపుకొని మిఠాయిలు తినుపించుకొని సంబరాలు జరుపుకొన్నారు ఈ యొక్క కార్యక్రమంలో డాక్టర్ మామిడాల సాంబశివరావు జక్కుల పాల్గుణ నాయకులగూడెం స్కూల్ చైర్మన్ గొలుసుల నరసింహారావు కత్తి బాలకృష్ణ ఓర్సు ఉపేందర్ చల్ల నాగేశ్వరరావు సంబరాలలో పాల్గొని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డిసిసి అధ్యక్షురాలిని శుభాకాంక్షలు తెలిపారు





## కోటగడ్డలో శివలింగాన్ని తాకిన సూర్యకిరణాలు

**బయ్యారం,మన నేషన్‌లిస్టు వాయిస్,మార్చి 4.**

బయ్యారం మండలం కోటగడ్డ గ్రామంలో కొలువైన శ్రీ కంఠమహేశ్వరాలయంలోని గర్భగుడిలోకీ సూర్య కిరణాలు బుధవారం శివలింగాన్ని తాకాయి.సూర్య కిరణాల శివలింగానికి అభిషేకం చేసినట్టుగా కనువిందు చేశాయి.ఈ అద్భుత దృశ్యాన్ని చూసిన గ్రామస్థులు చంద్రగ్రహణం ఏర్పడిన మరుసటి రోజే ఇలా జరగటం ఆశ్చర్యంగా ఉందని తెలిపారు.ఈ విశేషాన్ని పురస్కరించుకొని ఆలయంలో భక్తులు శివలింగానికి ప్రత్యేక పూజలు చేశారు.ఈ తంతు భక్తులు సెల్ ఫోన్ లలో ఫోటోలు,వీడియోలు తీసి సోషల్ మీడియాలో పెట్టడంతో వైరల్ గా మారాయి.



## ఇర్సులాపురం ఆశ్రమ పాఠశాలను తనిఖీ చేసిన ఏటిడిఓ

**బయ్యారం,మన నేషన్‌లిస్టు వాయిస్,మార్చి 4.**

బయ్యారం మండలం ఇర్సులాపురం ఆశ్రమ పాఠశాలను కొత్తగూడ ఏటిడిఓ భాస్కర్ బుధవారం తనిఖీ చేశారు.ఈ సందర్భంగా విద్యార్థులతో కలిసి భోజనం చేసి,ఆహార పదార్థాల నాణ్యతను పరిశీలించారు. అనంతరం పదో తరగతి విద్యార్థులకు నిర్వహిస్తున్న ఉచిత ప్రీ-ఫైనల్ పరీక్షలను పరిశీలించి,విద్యార్థుల విద్యా పురోగతిపై ఆరా తీశారు. ఉపాధ్యాయులతో సమీక్షా సమావేశం నిర్వహించి,తుది పరీక్షలకు విద్యార్థులను మెరుగ్గా సిద్ధం చేయాలని సూచించారు.అనంతరం స్టోర్‌రూమ్, టాయిలెట్స్, పాఠశాల ప్రాంగణాన్ని పరిశీలించి,పాఠశాల నిర్వహణ పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు డా.బి.శోభన్ బాబు,వర్డెన్ కె.లాలయ్య,ఎస్‌సీఆర్‌పీ జి.భద్రు, హీరాసింగ్, శ్రీను,వీరు, కాంతారావు, రవి,ఫిజికల్ డైరెక్టర్ వాలు, కృష్ణవేణి,తులసీదాస్ తదితరులు పాల్గొన్నారు.





## సింగారంలో ఘనంగా హోలీ సంబరాలు

**బయ్యారం,మన నేషన్‌లిస్టు వాయిస్,మార్చి 4.**

బయ్యారం మండలం సింగారం గ్రామంలో బుధవారం హోలీ సంబరాలను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు.ఈ వేడుకల్లో పిఆర్ టియూ మండల అధ్యక్షులు మోహన్ నాయక్ పాల్గొన్నారు.గ్రామంలోని బిఆర్ఎస్ శ్రేణులు,యువకులు,రైతులు, విద్యార్థులు ఒకరికొకరు రంగులు చల్లుకున్నారు.ఈ వేడుకల్లో సింగారం మాజీ సర్పంచ్ బానోత్ కోటి మాట్లాడుతూ హిందూ పురాణ కథ ప్రకారం చెడుపై మంచి గెలిచిన దానికి సంకేతం హోలీ పండుగ అని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ గుగులోత్ రజిత,మురామేస్త్రి గూగుల్ కమ్లి,చిన్ని,రాజమ్మ,సుగుణ, పద్మ హోలీ వేడుకల్లో ఉల్లాసంగా పాల్గొన్నారు.



## ఉప్పలయ్య భౌతిక కాయానికి నివాళులర్పించిన తిరుమల ప్రభాకర్ రెడ్డి

**బయ్యారం,మన నేషన్‌లిస్టు వాయిస్,మార్చి 4.**

బయ్యారం మండల కేంద్రంలోని గంగా బజార్ చెందిన గౌని ఉప్పలయ్య గత కొంత కాలంగా అనారోగ్యంతో ఇబ్బంది పడుతూ మంగళవారం సాయంత్రం మరణించారు.విషయం తెలుసుకున్న సోసైటీ మాజీ డైరెక్టర్ తిరుమల ప్రభాకర్ రెడ్డి గౌని ఉప్పలయ్య భౌతిక కాయానికి నివాళులర్పించారు.వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలుపుతూ వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వీరబోయిన సంపత్,సూరం సుధాకర్ రెడ్డి,పగడాల శ్రీనివాస్ గౌడ్,తమ్మిశెట్టి వెంకటపతి,పోతుగంటి సుమన్,నాశబోయిన గణేష్ తదితరులు పాల్గొన్నారు.



# మేనిఫెస్టోలో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చడమే లక్ష్యం!!

- సమత పుట్టింటి సారె పథకం అమలు!

- పేదింటి ఆడబిడ్డ కుటుంబానికి 5116 నగదు అందజేత

- మూడవ వార్డ్ కౌన్సిలర్ కందునూరి సమత కుమార్

**సుల్తానాబాద్ మార్చి-04 మన నేషన్‌లిస్టు వాయిస్**

సుల్తానాబాద్ మున్సిపాలిటీ మూడవ వార్డ్ కౌన్సిలర్ ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చడమే లక్ష్యంగా,మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగానే, పేదింటి ఆడబిడ్డల వివాహ వేడుకలకు అండగా నిలిచేందుకు సమత పుట్టింటి సారె పథకాన్ని అమలు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.ఈ పథకంలో భాగంగా, నేడు పోసాని రవీందర్ –రాజేశ్వరి ల కుమార్తె మానస వివాహానికి రెండు రోజుల ముందే ఐదు వేల నూట పదహారు రూపాయలు నగదును సమత పుట్టింటి సారె కింద అందజేశారు.ఈ సందర్భంగా వార్డ్ కౌన్సిలర్ కందునూరి సమత కుమార్ మాట్లాడుతూ,ఆడబిడ్డల పెళ్లి ఆ కుటుంబానికి ఎంతో వేడుకతో కూడుకున్న విషయమని,ఆ సమయంలో పుట్టింటి వారు ఇచ్చే 'సారె 'కి ఎంతో ప్రాముఖ్యత ఉంటుందన్నారు.అందుకే, ఒక అన్నగా, తమ్ముడిగా వారి పెళ్లి వేడుకలో భాగస్వామ్యం కావాలనే ఉద్దేశంతో, పెళ్లి ఖర్చులకు సాయంగా ఈ మొత్తాన్ని రెండు రోజుల ముందే అందజేస్తున్నాం అని తెలిపారు.కేవలం మాటలకే పరిమితం కాకుండా, చేతల్లో చూపిస్తూ పేద కుటుంబాలకు అండగా ఉంటున్నామని, అర్హులైన ప్రతి పేదింటి ఆడబిడ్డకు ఈ పథకం వర్తిస్తుందని ఆయన స్పష్టం చేశారు. అనంతరం లబ్ధిదారు ఆడబిడ్డ కుటుంబ సభ్యులు తమ బిడ్డ పెళ్లికి రెండు రోజుల ముందే ఆర్థిక సాయం అందడం పై హర్షం వ్యక్తం చేస్తూ కందునూరి సమత కుమార్ లకు కృతజ్ఞతలు తెలిపారు..



# కల్వకుర్తి బీసీ సంఘాల ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్మన్ రత్నమాల ఆనంద్ కుమార్ కి ఘన సన్మానం

**కల్వకుర్తి మార్చి 4 మన నేషన్‌లిస్టు వాయిస్**

నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి మున్సి పాలిటి చైర్మన్ బృంగి రత్నమాల ఆనంద్ కుమార్ కావడం తో బీసీ సంఘాలు సంతోషాన్ని వ్యక్తం చేస్తూ ఆయన ఇంటి వద్ద కల్వకుర్తి బీసీ సంఘాల నాయకులు బిసి ఉద్యోగుల బిసి సంఘం నాయకులు, బీసీ కుల నాయకులు ఉద్యమకారుల సంఘం ఆధ్వర్యంలో కల్వకుర్తి నూతన మున్సిపల్ చైర్మన్ భృంగి రత్నమాల ఆనంద్ కుమార్ ని ఘనంగా సన్మానించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఉద్యమ నాయకులు కుల సంఘ నాయకులు బీసీ లో నాయకులు పాల్గొన్నారు



# గద్దర్ విగ్రహా ఆవిర్భావ సభను విజయవంతం చేయాలి

మున్సిపల్ చైర్ పర్సన్ బృంగి రత్నమాల ఆనంద్ కుమార్

**కల్వకుర్తి మార్చ్ 4 మన నేషన్‌లిస్టు వాయిస్**

కల్వకుర్తి పట్టణంలో మార్చి 8న ప్రజాయుద్ధ నౌక గద్దర్ విగ్రహావిష్కరణ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ రత్నమాల ఆనంద్ కుమార్ ఆధ్వర్యంలో కరపత్రాలు ఆవిష్కరించారు .ఈ సందర్భంగా పీడిత ప్రజల హక్కుల కోసం నిరంతరం పోరాడిన వారు గద్దర్ అని కొనియాడారు. మార్చి 8న జరిగే గద్దర్ ఆవిర్భావ సభను విజయవంతం చేయాలని ఈ సందర్భంగా బృంగి రత్నమాల ఆనంద్ కుమార్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆవిష్కరణ గాకమిటీ చైర్మన్ శర్మ ,జేఏసీ చైర్మన్ సదానంద గౌడ్, బొజ్జన్న గోపాల్, సంజీవ, రజిత, నర్సింలు ,పడకంటి వెంకటేష్,మహేశ్ పాల్గొన్నారు



# తాగునీటికి శాశ్వత పరిష్కారానికై ప్రత్యేక చర్యలు!!

71.71 కోట్ల రూపాయలతో

చేపట్టనున్న పనులు!!

అమృత్ స్కీం పథకం జలబాండగార నిర్మాణం స్థలాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే!!

**మన నేషన్‌లిస్టు వాయిస్‌వనపర్తి ప్రతినిధి**

దినదిన అభివృద్ధి చెందుతున్న వనపర్తి పట్టణ భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని రానున్న మరో 50 ఏళ్ల తర్వాత కూడా తాగునీటి ఎద్దడి ఏర్పడకూడదన్న దూరదృష్టతో అమృత్ -2 పథకం ద్వారా చేపట్టే జలబాండగారాల నిర్మాణం కోసం బుధవారం వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి రాజనగరం శివారులో స్థల పరిశీలన చేశారుభవిష్యత్ కాలానికి పనికి వచ్చేలా నిర్మాణాలు ఉండాలని తాత్కాలిక ఆలోచనలు ఉండకూడదని దూర దృష్టితో ఆలోచన ఉండాలని అధికారులకు ఎమ్మెల్యే సూచించారు నాగవరంలో 5 లక్షల లీటర్ల సామర్థ్యాల జలబాండగారంరాజనగరం లో 6 లక్షల లీటర్ల సామర్థ్యం గల మరో జలబండగారం నిర్మించినట్లు వారు తెలిపారు ఇందుకు సంబంధించి71.71 కోట్లు ఖర్చు చేయునట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు కార్యక్రమంలో వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డ్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, మున్సిపల్ వైస్ చైర్మన్ మధుసూదన్ గౌడ్, మాజీ కౌన్సిలర్లు



బ్రహ్మాచారి, నాయకులు ఎస్ ఎల్ ఎన్ రమేష్, నక్క రాజు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారుపబ్లిక్ హెల్త్ డి ఈ శ్రీనివాసరావుమున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లుమున్సిపాలిటీ మరియు ఇంజనీర్లు ఎమ్మార్వో రమేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# నూతన ఆసుపత్రిని సందర్శించిన ఎమ్మెల్యే!!

**బిమన నేషన్‌లిస్టు వాయిస్‌వనపర్తి జిల్లా ప్రతినిధి**

వనపర్తి పట్టణం కొత్తకోట రోడ్డులో నూతనంగా ప్రారంభించిన హైందవ న్యూరో ఆసుపత్రిని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి సందర్శించారు ఆసుపత్రి యాజమాన్యంతో మాట్లాడి వారు అందించే వైద్యశాల గురించి తెలుసుకున్నారు వైద్యాన్ని వ్యాపార దృష్టితో కాకుండా మానవ సంబంధాల కు విలువలను ఇస్తూ వైద్యశాల అందించాలని ఆయన ఆసుపత్రి వర్గాలకు సూచించారు ఈ సందర్భంగా ఆస్పత్రి యాజమాన్యం ఎమ్మెల్యే ని శాలువాలతో సత్కరించారు వస్త్ర దుకాణాన్ని సందర్శించిన ఎమ్మెల్యే వనపర్తి పట్టణంలోని చందనా బ్రదర్స్ వస్త్ర దుకాణాన్ని బుధవారం వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి సందర్శించారు ఈ సందర్భంగా ఆయన వస్త్ర దుకాణంలో విధులు నిర్వహించే ఇబ్బందితో మాట్లాడారు ఈ సందర్భంగా వారు ఎమ్మెల్యే కి వారి వస్త్ర దుకాణం తరపున జ్ఞాపికను అందజేసి కృతజ్ఞతలు తెలిపారు కార్యక్రమంలో వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డ్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, మున్సిపల్ వైస్ చైర్మన్ మధుసూదన్ గౌడ్, మాజీ కౌన్సిలర్లు బ్రహ్మాచారి, నాయకులు ఎస్ ఎల్ ఎల్ రమేష్, నక్క రాజు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



# వైన్ షాపులో పని చేస్తున్న ఎంప్లాయ్ పై సర్పంచ్ దాడి....?

**బయ్యారం,మన నేషన్‌లిస్టు వాయిస్,మార్చి 4.**

బయ్యారం మండలంలోని జగ్గుతండ పంచాయతీ పరిధిలో కనకదుర్గ వైన్ షాపులో బుధవారం తను అడిగిన బీరు ఇవ్వలేదంటూ వైన్ షాప్ కౌంటర్ పని చేస్తున్న ఎంప్లాయ్ పై మండలానికి చెందిన ఓ సర్పంచ్ బార్ షాప్ లోకి దూరి ఇష్టనుసారం బూతులు తిడుతూ దాడికి పాల్పడినట్లు సమాచారం.. దీనిపై బాధితుడు బత్తుల గోపి వైన్ షాపు కౌంటర్లో విధులు నిర్వహిస్తుండగా బుధవారం రాత్రి మండలంలోని ఓ గ్రామపంచాయతీ కీ చెందిన సర్పంచ్ బీర్ బాటిల్ కావాలని అడగగా సంబంధించిన కంపెనీ బీరు లేదని వేరే కంపెనీలకు చెందిన బీరు ఉన్నదని తెలపడంతో ఆ బీరు ఎందుకు అమ్మడం లేదని ఇష్టమోచ్చినట్లు బూతులు తిడుతూ దాడికి పాల్పడినట్లు బాధితుడు తెలిపారు.దీనిపై స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయనున్నట్లు వారు తెలిపారు.





# కుక్కలు అడ్డుగా రావడంతో ద్విచక్రవాహనం అదుపుతప్పి ప్రమాదం

శాంతిప్రియ తలకు తీవ్ర గాయం-హైదరాబాద్ నిమ్స్‌లో చికిత్స

**చిన్నంబావి మండలం మన నేషన్‌లిస్టు వాయిస్**

చిన్నంబావి మండల పరిధిలోని పెద్దమారూర్ గ్రామానికి చెందిన అనుకలి నరసింహ, శాంతిప్రియ దంపతులు ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడ్డారు. మండల కేంద్రం సమీపంలో అకస్మాత్తుగా కుక్కలు గుంపుగా రోడ్డుకు అడ్డంగా రావడంతో వారు ప్రయాణిస్తున్న ద్విచక్ర వాహనం కుక్కలను ఢీకొని అదుపుతప్పి కింద పడ్డారు. ఈ ప్రమాదంలో శాంతిప్రియ తలకు తీవ్ర గాయం కావడంతో స్థానికులు వెంటనే స్పందించి ప్రథమ చికిత్స అనంతరం హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రికు తరలించారు. అక్కడ వైద్యులు అత్యవసర చికిత్స అందించి పర్యవేక్షణలో ఉంచగా, ఆరోగ్యం క్రమంగా మెరుగుపడింది. చికిత్స అనంతరం ఆమెను డిశ్చార్జ్ చేసినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. అనుకలి నరసింహ మాట్లాడుతూ, చిన్నంబావి కస్తూర్బా పాఠశాలలో చదువుతున్న తమ కుమార్తెను చూసేందుకు వెళ్తుండగా ఈ ప్రమాదం చోటుచేసుకుందని తెలిపారు. రోడ్డుపై నిర్లక్ష్యంగా తిరుగుతున్న కుక్కల కారణంగా ప్రమాదం జరిగినట్లు ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అదే విధంగా మాజీ సింగిల్ విండో వైస్ చైర్మన్ బిళ్ళకంటి విద్యాసాగర్ రావు ఆసుపత్రి వైద్యులతో సంప్రదించి తగిన చికిత్స అందేలా చర్యలు తీసుకోవడంతో ఆర్థిక సహాయం అందించారు. గ్రామస్తులు కూడా బాధిత కుటుంబానికి అండగా నిలిచారు. రహదారులపై తిరుగుతున్న వీధికుక్కల నియంత్రణకు సంబంధిత అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.



# తెలంగాణలో రాజ్యసభ మెంబర్ బీసీలకు ఇవ్వాలి

**ఇబ్రహీంపట్నం, 04 మర్చి మన నేషన్‌లిస్టు వాయిస్**



రంగారెడ్డి జిల్లా, తెలంగాణలో రాజసభ మెంబర్ బీసీలకు ఇవ్వాలి లేనిపక్షంలో కాంగ్రెస్ పార్టీ బీసీలకు మోసం చేస్తుందని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తాళ్లపల్లి కృష్ణ అన్నారు మాట్లాడుతూ. తెలంగాణ నే కాకుండా భారతదేశం మొత్తంలో చర్చ అంశంగా మారుతుంది. తెలంగాణ కాంగ్రెస్ పార్టీ నుంచి రాజ్యసభ మెంబర్ కు రెడ్లు తప్ప బీసీలు లేరా 85 శాతం ఉన్న బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీలు ఉండగా ప్రతి ఒక్కడు రెడ్డిని లీడర్లు చేయడం తప్ప రాహుల్ గాంధీ ఇచ్చిన పిలుపు మేరకు బీసీలకు 56 శాతం అని కామారెడ్డి డిక్లరేషన్ లో బహిరంగంగా చెప్పినప్పటికీ. తెలంగాణలో రేవంత్ రెడ్డి సర్కార్ రెడ్డిలకు ప్రోత్సహిస్తూ బీసీలను ముఖ్యమైన పదవుల వరకు రాకుండా రెడ్లకు అంటగడుతూ బీసీలను తుంగలో తొక్కుతూ బీసీల జీవితాలను నాశనం చేస్తున్న రేవంత్ రెడ్డి. పై చర్యలు తీసుకొని రాహుల్ గాంధీ ఇచ్చిన పిలుపు మేరకు రేవంత్ రెడ్డి మోసం చేస్తున్నారు. రాహుల్ గాంధీ ఆశయం మేరకు కాంగ్రెస్ పార్టీ నుండి రాజ్యసభకు బీసీ అభ్యర్థిని ప్రకటించాలని బీసీల తరఫున డిమాండ్ చేస్తున్నాం. అలా కానిపక్షంలో రాహుల్ గాంధీ ఇచ్చిన మాట కాంగ్రెస్ పార్టీకి విలువలు లేకుండా పోతుందనే విధంగా రెడ్ల మాటనే వింటూ ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీలకు ద్రోహం చేస్తుందనేది తెలంగాణ వ్యాప్తంగానే కాకుండా దేశవ్యాప్తంగా బీసీలకు నష్టం చేకూరుస్తున్నది బిజెపి ప్రభుత్వం కాదు కాంగ్రెస్ పార్టీ అని నిర్ధారించబడుతుంది. కాబట్టి తెలంగాణలో రాజ్యసభ మెంబర్ బీసీలకు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాం. త్యాళ్లపల్లి కృష్ణ కాంగ్రెస్ పార్టీ లీడర్ ఇబ్రహీంపట్నం తెలంగాణ.

# పెద్ది రైరై రారా పాటకు భారీగా లైక్స్

పాన్ ఇండియా స్టార్ రామ్ చరణ్ హీరోగా, బుచ్చిబాబు సన దర్శకత్వంలో తెరకెక్కుతున్న భారీ చిత్రం 'పెద్ది'పై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. విలేజ్ బ్యాక్‌డ్రాప్, ఎమోషన్, మాస్ ఎలిమెంట్స్ కలయికతో రూపొందుతున్న ఈ సినిమా నుంచి వచ్చిన ప్రతి అప్‌డేట్ అభిమానుల్లో ఆసక్తిని పెంచుతోంది. తాజాగా విడుదలైన సెకండ్ సింగిల్ 'రై రై రా రా' లిరికల్ వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారి రికార్డులు సృష్టిస్తోంది. ఈ పాటకు ఆస్కార్ విజేత ఏఆర్ రెహమాన్ స్వరాలు సమకూర్చి స్వయంగా ఆలపించడం విశేషం. అనంత శ్రీరామ్ అందించిన సాహిత్యం మాస్, మోటివేషనల్ టచ్‌తో ఆకట్టుకుంటోంది. జానీ మాస్టర్ రూపొందించిన కొరియోగ్రఫీ ఈ సాంగ్‌కు హైలైట్‌గా నిలిచింది. ముఖ్యంగా రామ్ చరణ్ వేసిన గ్రేస్‌ఫుల్ స్టెప్పులు, ఫాస్ట్ మూమెంట్స్ అభిమానులను ఫిదా చేస్తున్నాయి. కొందరు అభిమానులు ఆయన డ్యాన్స్‌ను 'చిరుత' రోజుల్ని గుర్తు చేసేలా ఉందని సోషల్ మీడియాలో కామెంట్లు చేస్తున్నారు. ఈ పాటపై మెగాస్టార్ చిరంజీవి కూడా ప్రశంసలు కురిపించారు. 'రై రై రా రా' సాంగ్ ఎనర్జీ, ఎమోషన్, సినీమాటిక్ బ్రిలియన్స్‌తో అద్భుతంగా ఉందని పేర్కొన్నారు. రామ్ చరణ్ డ్యాన్స్ తనను ఎంతో గర్వపడేలా చేసిందని, స్క్రీన్‌పై ఆయన గ్రేస్ ప్రత్యేకంగా మెరిసిందని వ్యాఖ్యానించారు. దర్శకుడు బుచ్చిబాబు సానా, ఏఆర్ రెహమాన్ సంగీతం, జానీ మాస్టర్ కొరియోగ్రఫీ, సినిమాటోగ్రాఫర్ రత్నవేలు, లిరిసిస్ట్ అనంత శ్రీరామ్ అందరి కృషి వల్లే ఈ సాంగ్ మరోస్థాయికి వెళ్లిందని అభినందించారు. ఈ ప్రశంసలకు బుచ్చిబాబు సానా భావోద్వేగంగా స్పందిస్తూ, మెగాస్టార్ నుంచి వచ్చిన మాటలు జీవితాంతం గుర్తుండిపోతాయని తెలిపారు. రికార్డుల విషయానికి వస్తే, విడుదలైన 24 గంటల్లోనే 'రై రై రా రా' లిరికల్ వీడియో 46.1 మిలియన్ వ్యూస్ సాధించి టాలీవుడ్‌లో అత్యధిక వ్యూస్ అందుకున్న లిరికల్ సాంగ్‌గా నిలిచింది. మాస్ బీట్, ఎనర్జిటిక్ ట్యూన్, రామ్ చరణ్ డ్యాన్స్ అన్నీ కలిసి ఈ రికార్డు సాధించడంలో కీలక పాత్ర పోషించాయి. అయితే టాప్ లిరికల్ వ్యూస్ జాబితాలో రెండో స్థానంలో కూడా 'పెద్ది' చిత్రానికే చెందిన 'చికిరి చికిరి' పాట 29.19 మిలియన్ వ్యూస్‌తో నిలవడం విశేషం.









# సాంప్రదాయిని సుప్పిని సుద్దిపూసని ఓ మంచి చిత్రం

## నటుడు శివాజీ వెల్లడి

శివాజీ, లయ మరోసారి నవ్వులు పంచేందుకు సిద్ధమయ్యారు. వారిద్దరూ ప్రధాన పాత్రల్లో నటించిన సినిమా 'సాంప్రదాయిని సుప్పిని సుద్దపూసని' సుధీర్ శ్రీరామ్ దర్శకుడు. 'ఈటీవీ విన్' ఒరిజినల్ మూవీగా రూపొందిన ఈ సినిమా థియేటర్లలో ఈనెల 6న విడుదల కానుంది. ఈ సందర్భంగా ప్రీ రిలీజ్ ఈవెంట్‌ను నిర్వహించారు. అందులో శివాజీ మాట్లాడుతూ మన దేశంలో వినోదం అనగానే సినిమానే గుర్తుకొస్తుందన్నారు. ఈటీవీ విన్ నుంచి సినిమా వస్తుందంటే ఆడియన్స్‌లో ఆసక్తి రెట్టింపు అవుతుంది. వారికి మరింత వినోదం ఇవ్వడం కోసం ఈటీవీ విన్ ప్రత్యేక ఆఫర్‌ను కూడా ప్రకటించింది. సింగిల్ స్క్రీన్స్‌లో రూ.499కే నాలుగు టికెట్స్‌తోపాటు లార్జ్ పాప్‌కార్న్, ఎంపిక చేసిన మల్టీప్లెక్స్‌ల్లో రూ.799కే నాలుగు టికెట్స్‌తోపాటు లార్జ్ పాప్‌కార్న్ అందించాలని నిర్ణయించుకుంది. సినిమా అందరికీ చేరువకావాలనే ఈ ఆఫర్‌ను 'ఈటీవీ విన్' బిజినెస్ హెడ్ సాయికృష్ణ ప్రకటించారు. సినిమా థియేటర్‌లలో పాప్‌కార్న్ అనేది చాలా పెద్ద ఇష్యూ.. దాన్ని ఈటీవీ విన్ సెట్ చేసేసింది. ఈ సినిమా కచ్చితంగా మీ అందరికీ నచ్చుతుంది. కుటుంబసమేతంగా చూసి ఎంజాయ్ చేసే చిత్రమిది. నేను ఈ సినిమాకు ఖర్చు పెట్టాల్సింది అంతా కూడా స్క్రీన్ మీదే పెట్టాను. ఒక్కోసారి టీచర్‌లా ప్రవర్తించాను. అలా ఉండడానికి కారణం.. ఒక గొప్ప సంస్థ నన్ను నమ్మి నాకు ఓ బాధ్యత ఇచ్చినప్పుడు వాళ్లకు మంచి అవుట్‌పుట్ ఇవ్వాలి. అందుకే ఈ సినిమాకు మరింత కష్టపడి వర్క్ చేశాను. వాళ్లకు మాట ఇచ్చినట్లు మంచి చిత్రం తీశాను. ఈ ఆఫర్‌ను మాత్రం అందరూ గుర్తుపెట్టుకోండి అని అన్నారు.




# కమల్, రజనీల మూవీపై సర్వత్రా ఆసక్తి

## వచ్చే యేడు షూటింగ్ మొదలవుతుందని టాక్

46 ఏళ్ల లాంగ్ గ్యాప్ తర్వాత లెజెండరీ యాక్టర్లు కమల్ హాసన్, రజనీకాంత్ కాంబోలో సినిమా వస్తున్న విషయం తెలిసిందే. ఈ చిత్రానికి 'జైలర్'ఫేం నెల్సన్ దిలీప్ కుమార్ దర్శకత్వం వహిస్తున్నాడు. అనిరుధ్ రవిచందర్ మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. ప్రతీ రోజు ఏదో ఒక అప్‌డేట్ నెట్టింట వైరల్ అవుతూ సినిమాపై హైప్ పెంచేస్తోంది. తాజా న్యూస్ ఒకటి మూవీ లవర్స్‌తోపాటు అభిమానుల్లో క్యూరియాసిటీ రేకెత్తిస్తుంది. సినిమా షూటింగ్ ఎప్పుడెప్పుడు మొదలవుతుందా..? అని ఎదురు చూస్తున్నఅభిమానుల కోసం అదిరిపోయే వార్త షేర్ చేశాడు మ్యూజిక్ డైరెక్టర్ అనిరుధ్ రవిచందర్. ఈ టాలెంటెడ్ కంపోజర్ ప్రకారం ఈ మూవీ షూట్ వచ్చే ఏడాది మొదలు కానుందని చెప్పాడు. ప్రస్తుతం రజినీకాంత్, కమల్ హాసన్ తమ కమిట్‌మెంట్స్ పూర్తి చేసుకున్న తర్వాత ఈ ప్రాజెక్ట్ షూటింగ్‌లో చేరనునున్నారని ఫిలింనగర్ సర్కిల్ ఇన్‌సైడ్ టాక్. భారీ బ్జడెట్‌తో తెరకెక్కుతున్న ఈ చిత్రాన్ని రెడ్ జెయింట్ మూవీస్ నిర్మిస్తోంది. కాగా ఈ సినిమాని 80స్, 90స్‌లో ఉపయోగించిన ఫిల్మ్ కెమెరాలతో షూట్ చేయనున్నారంటూ ఓ క్రేజీ అప్‌డేట్ నెట్టింట వైరల్ అవుతోంది. నెల్సన్, రాజీవ్ మీనన్ ఇప్పటికే ప్రోమోను ఇదే పద్ధతిలో షూట్ చేయాలనుకున్నా.. టైం తక్కువగా ఉండటం వల్ల డిజిటల్ మెథడ్‌లో ప్రోమోను తెరకెక్కించారని ఇన్‌సైడ్ టాక్. మల్టీస్టారర్ స్పెషల్ గ్లింప్స్ కూడా విడుదల చేయగా.. గ్లింప్స్‌లో కమల్-రజనీ ఇద్దరూ ఎవరు స్టైల్‌లో వారు కనిపిస్తూ.. కాస్ట్యూమ్స్, బూట్లు, బెల్ట్, వాచ్, కళ్లద్దాలతో ఒకరినొకరు డామినేట్ చేసుకునేలా కనిపిస్తూ సందడి చేస్తున్నారు.


# మణిపురి బూంగ్‌కు బ్రిటిష్ అకాడమీ అవార్డు

మణిపురి భాషలో తెరకెక్కిన 'బూంగ్' చిత్రం ప్రతిష్టాత్మకమైన బ్రిటీష్ అకాడమీ ఆఫ్ ఫిల్మ్ అండ్ టెలివిజన్ ఆర్ట్స్ 2026 అవార్డుల్లో సత్తా చాటిన సంగతి తెలిసిందే. ఈ చిత్రం 'బెస్ట్ చిల్డ్రన్ అండ్ ఫ్యామిలీ ఫిల్మ్' కేటగిరీలో విజేతగా నిలవడమే కాకుండా బాఎ÷-టా గెలుచుకున్న తొలి భారతీయ సినిమాగా చరిత్ర సృష్టించింది. ఈ అద్భుత విజయం తర్వాత మేకర్స్ ఈ చిత్రాన్ని దేశవ్యాప్తంగా భారీ స్థాయిలో విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. తాజాగా ఈ సినిమా విడుదల తేదీతో పాటు ట్రైలర్‌ను విడుదల చేసింది చిత్రయూనిట్. ప్రపంచ వేదికపై భారతీయ ప్రాంతీయ సినిమా సత్తాను చాటిన ఈ చిత్రం మార్చి 6న థియేటర్లలోకి రాబోతుంది. ఎక్సెల్ ఎంటర్‌టైన్‌మెంట్ పతాకంపై ప్రముఖ నిర్మాతలు ఫర్హాన్ అక్తర్, రితేష్ సిధ్వానీ ఈ ప్రాజెక్ట్‌ను నిర్మించగా, లక్ష్మీప్రియ దేవి దర్శకత్వం వహించారు. ఈ సినిమా కథ విషయానికి వస్తే, మణిపూర్‌లోని ఒక మారుమూల గ్రామానికి చెందిన 'బూంగ్' అనే చిన్నారి చుట్టూ కథ తిరుగుతుంది. తన తల్లి ముఖంలో చిరునవ్వు చూడాలని తపించే ఆ బాలుడు, ఆమెకు ఇచ్చే అత్యంత విలువైన బహుమతి తన తండ్రిని తిరిగి ఇంటికి తీసుకురావడమేనని బలంగా నమ్ముతాడు. ఈ క్రమంలో తన స్నేహితుడితో కలిసి తండ్రి కోసం అతడు చేసే అన్వేషణ, ఆ ప్రయాణంలో ఎదురయ్యే అనుభవాలు ప్రేక్షకులను కంటతడి పెట్టిస్తాయి. దర్శకురాలు లక్ష్మీప్రియ దేవి చిన్నపిల్లల అమాయకత్వాన్ని, వారిలోని స్వచ్ఛమైన ప్రేమను అత్యంత సహజంగా వెండితెరపై ఆవిష్కరించారు.




# యశ్ టాక్సిస్ జూన్‌కి వాయిదా

యశ్ హీరోగా రానున్న తాజా సినిమా 'టాక్సిక్' గీతూ మోహన్‌దాస్ దర్శకత్వంలో ఇది రూపొందుతోంది. 'ఎ ఫెయిరీటేల్ ఫర్ గ్రోన్‌అప్స్' అనేది ఉప శీర్షిక. భారీ స్థాయిలో రూపొందుతోన్న ఈ చిత్రం వాయిదా పడింది. ఈ విషయాన్ని తెలుపుతూ నిర్మాణ సంస్థ ఓ పోస్ట్ పెట్టింది. మొదట ఈ మూవీని మార్చి 19న విడుదల చేయాలని భావించారు. కానీ, ప్రస్తుతం పశ్చిమాసియాలో యుద్ధ పరిస్థితులు నెలకొన్న దృష్ట్యా దీన్ని జూన్ 4కు వాయిదా వేస్తున్నట్లు ప్రకటించారు. 'మేం ఈ 'టాక్సిక్'ను అన్ని భాషల్లో విడుదల చేయాలని నిర్ణయించుకున్నాం. ప్రపంచవ్యాప్తంగా ఇంగ్లిష్‌లోనూ రిలీజ్ చేయాలి. ప్రస్తుతం పశ్చిమాసియాలో పరిస్థితులు అందరికీ తెలిసినవే. ఇలాంటి సమయంలో సినిమాను విడుదల చేయడం సరైన నిర్ణయం కాదు. అందుకే వాయిదా వేస్తున్నాం' అని నిర్మాణ సంస్థ పేర్కొంది. ఇక ఇందులో యశ్‌తో పాటు అయిదుగురు హీరోయిన్లు కీలక పాత్రలు పోషిస్తున్నారు. నదియా పాత్రలో కియారా కనిపించ నుండగా హ్యూమా ఖురేషీ ఎలిజిబెత్‌గా, నయనతార గంగ పాత్రలో, రెబెకాగా తారా సుతారియా అలరించనున్నారు. మెలిసా అనే పాత్రలో రుక్మిణి వసంత్ ఆకట్టుకోనున్నారు. ఇటీవల విడుదలైన టీజర్ చర్చనీయాంశమైన విషయం తెలిసిందే.




PRINTED AND PUBLISHED by VASISTA PRINTERS 18-97, 306, 3RD FLOOR, RAJINIGANDHA COMPLEX, KAMALA NAGAR, CHAITANYAPURI, SAROORNAGAR, RANGAREDDY, TELANGANA - 500060, RNI No :TGTEL/25/A4284 EDITOR KOMMU SRINIVAS, Contact - 9666023180 & 8096660656